భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

తెలుగు దినపత్రిక

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి   తెలంగాణ - రంగారెడ్డి   సంపుటి : 01   సంచిక : 260   మంగళవారం , అక్టోబర్ 20, 2026 ,   పేజీలు - 12   వెల : 1 /-

పాఠకులకు ప్రకటనకర్తలు శ్రేయోభిలాషులకు

విజయ దశమి శుభాకాంక్షలు

నేడు దసరా పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (21 అక్టోబర్ బుధవారం) సంచిక వెలువడదు .. (పునర్దర్శనం గురువారం)

ఎడిటర్

పారిశ్రామికాభివృద్ధికి
శాంతిభద్రతలే కీలకం!

● ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానం కావాలి ● ఫ్యూచర్ సిటీలో పోలీస్ కమిషనరేట్ ప్రారంభం ● రూ.200 కోట్లతో ఎన్ఐయూఎం నూతన ప్రాంగణం ● డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

హైదరాబాద్,అక్టోబర్ 19 : రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణే ప్రధానమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ విధానాల్లో చిత్తశుద్ధి, ఆధునిక పోలీసు వ్యవస్థ సమర్థంగా పనిచేస్తేనే ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించగలమని తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పనిచేస్తోందని పేర్కొన్నారు.సోమవారం భారత్ ఫ్యూచర్ సిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ భవన సముదాయాన్ని ప్రారంభించారు. అనంతరం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం) నూతన ప్రాంగణ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, వేగవంతమైన పోలీసు సేవలు అందించడమే కమిషనరేట్ ప్రధాన లక్ష్యమని వివరించారు.**ఆధునిక సాంకేతికతతో పోలీసు సేవలు**కృత్రిమ మేధ, సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ ఆధారాల విశ్లేషణ, మహిళల భద్రత వంటి అంశాలపై మిగతా2లో...

ఎల్‌నినోపై అప్రమత్తంగా
ఉండాలి!

● తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు ● అక్రమ నీటి మోటార్ల తొలగింపు.. తాగునీటి అవసరాలకే బోరుబావుల అనుమతులు

హైదరాబాద్,అక్టోబర్ 19 : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీరు, విద్యుత్ కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. జిల్లాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంపై సోమవారం సీనియర్

మిగతా2లో...

ఎల్‌నినో పరిస్థితులపై అధ్యయనానికి
కేబినెట్ ఉపసంఘం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన కమిటీ ఏర్పాటు

భూ వివాదాల శాశ్వత
పరిష్కారమే లక్ష్యం

- రైతుల హక్కుల పరిరక్షణకు భూభారతి.. అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు

హైదరాబాద్,అక్టోబర్ 19 : రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. భూభారతి, రెవెన్యూ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. రైతుల భూమి హక్కులకు భద్రత కల్పించడంతోపాటు రెవెన్యూ సేవల్లో పారదర్శకత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.భూభారతి చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ, భూముల పునఃసర్వే, పెండింగ్ భూ సమస్యల పరిష్కారంపై మంత్రి సమీక్షించారు. అర్హులైన రైతులకు భూమి హక్కు పత్రాలు అందేలా మిగతా2లో...

యెమెన్‌లో హౌతీల క్షిపణి
దాడి.. 53 మంది మృతి!

● సైనిక శిక్షణ శిబిరంపై మూడు బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపాటు ● 200 మందికి పైగా గాయాలు

షబ్వా,అక్టోబర్ 19 : యెమెన్‌లో మరోసారి హింస చెలరేగింది. ప్రభుత్వ భద్రతా దళాల శిక్షణ శిబిరంపై హౌతీ తిరుగుబాటు దారులు బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేశారు. ఈ ఘటనలో కనీసం 53 మంది మృతి చెందగా, మరో 200 మందికి పైగా గాయపడ్డారు. దక్షిణ యెమెన్‌లోని షబ్వా ప్రావిన్స్‌లో సోమవారం ఈ దాడి జరిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. సైనిక శిక్షణ జరుగుతున్న సమయంలో మూడు క్షిపణులు శిబిరాన్ని తాకినట్లు సమాచారం. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. హౌతీ ప్రతినిధులు దాడికి బాధ్యత ప్రకటిస్తూ, ఆ శిబిరంలో సౌదీ అధికారుల ఆధ్వర్యంలోని బలగాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే, దీనికి సంబంధించి వారు ఆధారాలు వెల్లడించలేదు. మిగతా2లో...

అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక దసరా

- ప్రజలందరికీ విజయదశమి

హైదరాబాద్,అక్టోబర్ 19 : అధర్మంపై ధర్మం, చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, మిగతా2లో...

ఉక్రెయిన్‌తో ఘర్షణకు చెక్!

- ట్రంప్, జిన్‌పింగ్‌లతో త్రైపాక్షిక భేటీకి పుతిన్ ప్రతిపాదన
- నవంబర్‌లో శిఖరాగ్ర సమావేశానికి యత్నాలు

కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలి

- ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



కేసీఆర్ ఫామ్‌హౌస్ వివాదం..

ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ నోటీసులు!

కొండపోచమ్మ సాగర్ నీటి మళ్లింపుపై ఆరోపణలు

సామాజిక మాధ్యమాల్లో పోస్టులు తొలగించాలని డిమాండ్

సింగరేణి అధికారులకు వేతనాల పెంపు..
దసరా కానుక!

- 1,800 మంది అధికారులకు ప్రయోజనం.. అక్టోబర్ జీతాల నుంచే అమలు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

ఉక్రెయిన్‌తో ఘర్షణకు చెక్!

మాస్కో,అక్టోబర్ 19 :
రష్యాఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా కీలక పరిణామం చోటుచేసుకున్నట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించా యి. ఉక్రెయిన్‌తో వివాదంపై చర్చించి, రష్యాకు అనుకూలమైన శాంతి ఒప్పందం కుదుర్చుకునే లక్ష్యంతో వచ్చే నెలలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో త్రైపాక్షిక సమావేశం నిర్వహించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతిపాదించినట్లు సమాచారం.అక్టోబర్ 9న ట్రంప్‌తో జరిగిన ఫోన్ సంభాషణలో పుతిన్ ఈ ఆలోచనను ప్రస్తావించినట్లు నివేదిక పేర్కొంది. నవంబర్ 18, 19 తేదీల్లో చైనాలోని షెన్‌జెన్‌లో జరగనున్న ఆసియాపసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు సందర్భంగా ఈ చర్చలు నిర్వహించే అవకాశాన్ని రష్యా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అయితే, ఈ సమావేశానికి ట్రంప్ ఇంకా అధికారికంగా అంగీకరించలేదు. చైనా కూడా ట్రంప్ పాల్గొంటే అభ్యంతరం ఉండబోదని సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం.ఈ ప్రతిపాదనపై ఉక్రెయిన్, అమెరికాయూరోపియన్ దేశాల మిత్రపక్షాల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా శాంతి చర్చల్లో ఉక్రెయిన్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.మరోవైపు, రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల్లో గణనీయమైన పురోగతి సాధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.
అయితే, త్రైపాక్షిక సమావేశం ఖరారైందా, దాని ద్వారా ఒప్పందం కుదురుతుందా అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

కేసీఆర్ ఫామ్‌హౌస్ వివాదం..

హైదరాబాద్, 19 : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్‌కు కొండపోచమ్మ సాగర్ నీటిని మళ్లించారంటూ వస్తున్న ఆరోపణలపై రాజకీయ వివాదం ముదురుతోంది. ఈ వ్యవహారంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలకు బీఆర్ఎస్ న్యాయ విభాగం నోటీసులు జారీ చేసింది.బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, న్యాయ విభాగం ఇన్‌ఛార్జి సోమ భరత్ కుమార్ ఈ నోటీసులు పంపించినట్లు సమాచారం. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అంశంపై ఇప్పటికే ఓ తెలుగు దినపత్రిక యాజ మాన్యానికి, సంపాదకుడికి నోటీసులు పంపించినట్లు పార్టీ వెల్లడించింది.సంబంధిత ఆరోపణలతో తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో చేసిన పోస్టులను వెంటనే, బేషరతుగా తొలగించాలని, ఆరోపణలను ఉపసంహరించుకో వాలని ముగ్గురు కాంగ్రెస్ నేతలను బీఆర్ఎస్ న్యాయ విభాగం కోరింది. సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహిం చబోమని హెచ్చరించింది.నోటీసులకు స్పందించక పోతే పరువునష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేసింది. కాంగ్రెస్ నేతల స్పందన, ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు తదుపరి పరిణామాల్లో కీలకం కానున్నాయి.

పారిశ్రామికాభివృద్ధికి శాంతిభద్రతలే కీలకం!

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణ పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని సీఎం తెలిపారు. ఇప్పటికే 210 మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది కృత్రిమ మేధ వినియోగంపై ప్రత్యేక శిక్షణ పూర్తి చేశారని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ విస్తరణకు అనుగుణంగా పోలీసు జోన్లు, డివిజన్లు, మహిళా పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

రూ.200 కోట్లతో ఎన్ఐయూఎం ప్రాంగణం భారత్ ఫ్యూచర్ సిటీలో 20 ఎకరాల స్థలంలో సుమారు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఎన్ఐయూఎం నూతన ప్రాంగణాన్ని నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 2028 జూన్ 2 నాటికి నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పర్యావరణహితంగా, నెట్‌జీరో లక్ష్యంతో ఈ ప్రాంగణాన్ని రూపొందించనున్నారు. భవనాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు, సౌరశక్తితో నీటిని వేడి చేసే సదుపాయాలు, ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేయనున్నారు.

పట్టణ పాలనపై పరిశోధనలు.. అధికారులకు శిక్షణ ఈ ప్రాంగణంలో పట్టణ పాలన, ఆర్థిక వనరుల సమీకరణ, మౌలిక సదుపాయాలు, పట్టణ రవాణా, సామాజిక-ఆర్థిక అభివృద్ధి, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు తదితర అంశాలపై పరిశోధనలు చేపట్టనున్నారు. కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చేందుకు సామర్థ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. శిక్షణార్థులు, పరిశోధకులు, నిపుణుల కోసం 122 నివాస గదులను నిర్మించనున్నారు. ఎన్ఐయూఎం ఇప్పటివరకు 6,000 మందికి పైగా ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ అందించిందని సీఎం తెలిపారు. పట్టణాల అభివృద్ధి, ప్రణాళికల రూపకల్పన, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి రంగాల్లో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

గ్లోబల్ సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026' ఏర్పాట్లను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాల నుంచి పారిశ్రామికవేత్తలు హాజరయ్యేలా అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు చేయాలని సూచించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, నిర్దేశిత గడువుకు ముందే పనులు పూర్తి చేయాలని, నవంబర్ నెలాఖరులోగా సమ్మిట్ ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం, పారిశ్రామికాభివృద్ధికి భరోసా ఇవ్వడం, ఆధునిక పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షణీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం వివరించారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినోపై అప్రమత్తంగా ఉండాలి!

(మొదటి పేజీ తరువాయి)
ఐఏఎస్ అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో పరిస్థితులను సమీక్షించారు. రాష్ట్రంలో వ్యవసాయ, గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా కొనసాగుతోందని, పరిశ్రమలకు విద్యుత్ కోతలు విధించడం లేదని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని ఆదేశించారు. అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. యాదాద్రి థర్మల్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక నిఘా స్థానిక నీటి వనరుల నుంచి అక్రమంగా మోటార్లతో నీటిని తోడటం వల్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడుతోందని అధికారులు వివరించారు. హైదరాబాద్‌లో నల్లాలకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడే వారిపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. హైడ్రా తదితర సంస్థల సహకారంతో అక్రమ మోటార్లను తొలగిస్తున్నట్లు వెల్లడించారు.

తాగునీటి అవసరాలకే బోరుబావుల తవ్వకాలు హైదరాబాద్‌లో నిబంధనల ప్రకారం తాగునీటి అవసరాలకే కొత్త బోరుబావుల తవ్వకాలకు అనుమతించాలని అధికారులు స్పష్టం చేశారు. నిర్మాణ పనుల కోసం కొత్త బోర్లు వేయడానికి అనుమతులు ఇవ్వవద్దని సూచించారు. ఇప్పటికే ఉన్న బోరుబావులను తాగునీటి అవసరాల కోసం మరింత లోతుగా తవ్వేందుకు నిబంధనల మేరకు అనుమతిస్తామని తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణ పనులకు శుద్ధి చేసిన మురుగునీటిని ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాల మట్టం తగ్గుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇతర జిల్లాల్లోనూ తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఎల్‌నినో ప్రభావంపై త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించడంతో పాటు మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కూడా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ప్రాణహిత జలాల కోసం కవిత పోరుబాట!

నవంబర్ నెలాఖరులోగా కాఫర్ డ్యాం పనులు ప్రారంభించాలి
కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద కవిత డిమాండ్

కన్నెపల్లి,అక్టోబర్ 19: రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద కాఫర్ డ్యాం నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరులోగా ప్రారంభించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాణహిత నది నీటిని రైతులకు ఉపయోగపడేలా మళ్లించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత, అందుబాటులో ఉన్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేడిగడ్డ బ్యారేజీ సమస్యను సాకుగా చూపకుండా రైతులకు సాగునీరు అందించే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అన్నారు. సుమారు రూ.25 కోట్లతో నెలన్నర రోజుల్లో కాఫర్ డ్యాం పనులు పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం నవంబర్ నెలాఖరులోగా పనులు ప్రారంభించకపోతే కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేపడతామని కవిత హెచ్చరించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించి, సాగునీటి కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

యెమెన్‌లో హౌతీల క్షిపణి దాడి.. 53 మంది మృతి!

(మొదటి పేజీ తరువాయి)
యెమెన్‌లో ప్రభుత్వ బలగాలు, హౌతీ తిరుగుబాటుదారుల మధ్య ఇటీవలి కాలంలో ఘర్షణలు తీవ్రతరమయ్యాయి. గతంలో కొనసాగిన కాల్పుల విరమణ ఒప్పందం విచ్ఛిన్నం కావడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. తాజా దాడితో ప్రాంతంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి.

అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక దసరా

(మొదటి పేజీ తరువాయి)
సంప్రదాయాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.దసరా పండుగ ధైర్యం, ధర్మం, సత్యం, ఐక్యత, ఆత్మవిశ్వాసం వంటి విలువలను నేర్పుతుందని సీఎం పేర్కొన్నారు. అహంకారం, అసూయ, ద్వేషం, అన్యాయం వంటి ప్రతికూల భావాలను విడిచిపెట్టి ప్రేమ, కరుణ, సోదరభావం, మానవత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహిషాసురుడిపై దుర్గాదేవి సాధించిన విజయం, రావణుడిపై శ్రీరాముడి గెలుపు ధర్మానికి ఉన్న శక్తిని చాటిచెబుతాయని తెలిపారు. తెలంగాణలో జమ్మిచెట్టును పూజించడం, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు అందించి ఆశీర్వాదాలు తీసుకోవడం వంటి సంప్రదాయాలు ప్రకృతిని గౌరవించడం, పెద్దలను ఆదరించడం నేర్పుతాయని పేర్కొన్నారు.ఈ విజయదశమి ప్రతి ఇంటా ఆనందం, సంతోషం, ఐశ్వర్యం నింపాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అభివృద్ధి, విజయాలు కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలి

- ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి,అక్టోబర్19 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రజలందరికీ గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. సోమవారం తన సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా పండుగ సందేశాన్ని అందించారు.రైతుల శ్రమకు తగిన ఫలితం అందించడం, మహిళలకు సాధికారత కల్పించడం, యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి జగన్మాత ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దీవెనలతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రజలందరికీ మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎల్‌నినో పరిస్థితులపై అధ్యయనానికి కేబినెట్ ఉపసంఘం

హైదరాబాద్:అక్టోబర్ 19 : రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను సమీక్షించి, వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలను సూచించేందుకు తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షత వహించనున్నారు. సభ్యులుగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దాసరి అనసూయ (సీతక్క), వాకిటి శ్రీహరి వ్యవహరించనున్నారు.ఎల్‌నినో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, తాగునీటి కొరత, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై ప్రభావాన్ని అంచనా వేయడం, ముందస్తు చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సింగరేణి అధికారులకు వేతనాల పెంపు.. దసరా కానుక!



హైదరాబాద్,అక్టోబర్ 19: సింగరేణి అధికారులకు ప్రభుత్వం దసరా కానుక అందించింది. కోల్‌ఇండియా తరహాలో ఎగ్జిక్యూటివ్ క్యాడర్ ఈ-1 నుంచి ఈ-7 వరకు పనిచేస్తున్న సుమారు 1,800 మంది అధికారులకు వేతన సవరణ చేస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి పర్సనల్ డైరెక్టర్ గౌతమ్ పోట్రు సోమవారం ఈ ఉత్తర్వులు విడుదల చేశా రు. సవరించిన ప్రాథమిక వేతనాలు 2017 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు పరిగణిం చనుండగా, ఆర్థిక ప్రయోజనాలు 2026 సెప్టెంబర్ 25 నుంచి వర్తించనున్నాయి. పెరిగిన వేతనా లను అక్టోబర్ నెల జీతాల నుంచే చెల్లించనున్నారు. కొత్త వేతన స్కేల్ ప్రకారం ఈ-1 క్యాడర్ ప్రాథ మిక వేతనం రూ.40 వేల నుంచి రూ.60 వేలకు, ఈ-2 క్యాడర్ రూ.50 వేల నుంచి రూ.70 వేలకు, ఈ-3 క్యాడర్ రూ.60 వేల నుంచి రూ.80 వేలకు, ఈ-4 క్యాడర్ రూ.70 వేల నుంచి రూ.90 వేలకు, ఈ-5 క్యాడర్ రూ.80 వేల నుంచి రూ.లక్షకు, ఈ-6 క్యాడర్ రూ.90 వేల నుంచి రూ.1.20 లక్షలకు పెరగనుంది. ఈ నిర్ణయంతో సింగరేణి అధికారులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది.

భూ వివాదాల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)
క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూముల వివరాల్లో ఉన్న లోపాలను సరిచేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.భూముల పునఃసర్వే ద్వారా దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నారాయణపురం గ్రామంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూమిపై హక్కులు కల్పించినట్లు వివరించారు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల పరిధిలో 15 గ్రామాలకు చెందిన 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు సంబంధించి భూమి హక్కు పత్రాలు అందించినట్లు తెలిపారు.రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా భూమి రికార్డులను క్రమబద్ధీకరించాలని అధికారులకు సూచించారు. భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తన పేరులో గొప్ప కోసం
మా లక్ష్మి పథకాన్ని తీసుకురావడం ఆర్టీసీకి ఆర్థిక భారంగా మారింది

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19 : ఆర్టీసీకి రావాల్సిన బకాయిలు ప్రభుత్వమే చెల్లించాలి చెల్లించకుండా ఆర్టీసీకి ఉన్న ఆస్తులను అమ్మి రిటైర్మెంట్ అయిన కార్మికుల బకాయిలని ఇస్తామని ట్రాన్స్పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పాడు చెప్పడము విడ్డూరంగా ఉంది గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆర్టీసీ ఆస్తుల కోసం మాట్లాడలేదు ఈరోజు పేపర్లో వచ్చిన వార్త చూసిన తర్వాత కార్మికుల్లో వేరే ఆలోచనలు కలుగుతుంది ప్రభుత్వం చెల్లించాల్సిన బాధ్యతను మరిచిపోయి ఆర్టీసీ ఆస్తులు అమ్మి ఇస్తాము అని చెప్పడం జరిగింది దానికి నాయకులు చప్పట్లు కొట్టడం చాలా విడ్డూరంగా ఉంది ఆర్టీసీ కి మా లక్ష్మి కాదు స్టూడెంట్ పాసు వికలాంగులై అతికరపాసులై దాదాపు సాలిన 100 కోట్లు ఇవ్వడం లేదు ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఆస్తులు అమ్ముదాం అనే మాట మంత్రి వెనుక తీసుకోవాలని ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము ఆర్టీసీని బలోపేతం చేయడము కార్మికుల సంక్షేమము ప్రజలకు సౌకర్యాన్ని ఇయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పైనే ఉందని తెలియజేస్తున్నాము.

బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్...!

భవిష్యత్ ప్రజాపాలన అక్టోబర్19 పాలకుర్తి (కొడకండ్ల): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి పత్రికల సమావేశంలో చేసిన బహిరంగ చర్చ జరపకుండా భాజపా నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి కొడకండ్ల పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు. అరెస్ట్ అయిన వారిలో భాజపా సీనియర్ నాయకుడు దొంగరి మహేందర్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, మండల ఉపాధ్యక్షుడు పబ్బా సంతోష్ తదితరులున్నారు.

నేలకొరిగిన మరో కలం యోధుడు

- సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావు మృతి
- నలబై ఏళ్ళుగా అద్దె ఇంట్లోనే...
- సర్కారు ఇంటి జాగ కోసం ఎదురు చూసి...

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19: సీనియర్ జర్నలిస్టు వద్దూరి శ్రీనివాస రావు గుండె పోటుతో ఆదివారం రాత్రి మరణించారు. ఆయన వయసు 64 సంవత్సరాలు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు. వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో నాగోల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అతనికి ఊపిరి తిత్తులు దెబ్బ తిన్నాయని చెప్పారు. వారం రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి గుండెపోటు వచ్చి మృతి చెందారని శ్రీనివాసరావు సతీమణి లలితా దేవి చెప్పారు.

నలబై ఏళ్ళుగా....

1986లో జాగృతి పత్రికలో సబ్ ఎడిటర్ గా కెరీర్ ను ప్రారంభించిన వద్దూరి శ్రీనివాస రావు ముప్పై ఏళ్ళు వివిధ పత్రికలో పని చేశారు. కృష్ణా పత్రిక, వార్త, సాక్షి దినపత్రికల్లో సీనియర్ సబ్ ఎడిటర్ గా పని చేసిన ఆయన ప్రస్తుతం దర్బార్ పేరుతో సొంత వెబ్ సైట్ ను నడుపుతున్నారు.

అద్దె ఇంట్లో ఉంటూ... ఇంటి స్థలం కోసం ఎదురు చూస్తూ...

నాలుగు దశాబ్దాలుగా తన కలంతో అక్షరాలు దిద్ది వార్తలుగా మలిచిన శ్రీనివాసరావు నీతీ నిజాయితో పేదరికంలో బతికాడు. తనకు వచ్చిన జీతంతో కుటుంబాన్ని పోషించుకుంటూ తన ఇద్దరు పిల్లలను చదించుకున్నారు. ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం పొందాలనుకున్న శ్రీనివాసరావు కల నెరవేరకుండానే కన్ను మూశారు. పదిహేనేళ్ళ క్రితం సాక్షిలో పని చేస్తున్నప్పుడు అద్దె ఇంట్లో ఉంటున్న అతను ఇంటి స్థలం కోసం జవహర్ లాల్ నెహ్రు జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం

తీసుకొని లక్ష రూపాయలు చెల్లించారు. కొన్నేళ్ళ తర్వాత ఇంటి స్థలం రాకపోవడంతో సొసైటికి చెల్లించిన డబ్బులు వాపస్ తీసుకున్నారు. ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం వస్తుందేమో అన్న ఆశతో ఉన్న శ్రీనివాసరావు తిరిగి గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలో సభ్యుడిగా చేరారు. ఉప్పల్ లో నేటికీ అద్దె ఇంట్లో ఉంటున్న శ్రీనివాసరావు సొంత ఇంటి కల నెరవేరకుండానే చనిపోయారు.

నిన్న రఘు... నేడు శ్రీనివాసరావు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా జర్నలిస్టులు ఇళ్ళస్థలాలు పొందే అవకాశం లేకుండా పోతుంది. తరాలు మారినా తలరాతలు మారని చందంగా, ప్రభుత్వాలు మారినా... పాత్రికేయులు స్థితి గతులు మారడం లేదు. ఇళ్ళస్థలాల కోసం ఎదిరి చూస్తూ ఎంతోమంది జర్నలిస్టులు చనిపోతున్నారు. నిన్న చనిపోయిన సీనియర్ జర్నలిస్టు రఘు అంత్యక్రియలు ముగియగానే నేడు సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావు కన్ను మూశారు.

టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

సీనియర్ జర్నలిస్టు వద్దూరి శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్ లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు, సీనియర్ పాత్రికేయుడు వద్దూరి శ్రీనివాసరావు అకాల మృతికి సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, డైరెక్టర్ యర్రమిల్లి రామారావులు ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు.

కూకట్‌పల్లి సుమిత్రానగర్ దుర్గమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా పూర్ణాహుతి హోమం

- శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం.. భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి కార్యక్రమం

కూకట్‌పల్లి, సుమిత్రానగర్: భవిష్యత్ ప్రజాపాలన రిపోర్టర్ శివయ్య: కూకట్‌పల్లి సుమిత్రానగర్‌లోని శ్రీ దుర్గామాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజనంతో సందడిగా మారింది. అమ్మవారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి, భక్తులకు దివ్యదర్శనం కల్పించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, అమ్మవారి నామస్మరణల మధ్య ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూర్ణాహుతి హోమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేదమంత్రోచ్చారణల నడుమ పెద్ద పంతులు వేమూరు వంశీకృష్ణ గారు ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు హోమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పూర్ణాహుతి కార్యక్రమంలో భాగంగా భక్తులు సమర్పించిన పూజా ద్రవ్యాలతో హోమం నిర్వహించి, లోకకల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.

ఆలయానికి తరలివచ్చిన భక్తులు

శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణను దర్శించుకునేందుకు సుమిత్రానగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. పూర్ణాహుతి హోమం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్ద పంతులు వేమూరు వంశీకృష్ణ గారు, టెంపుల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి భాస్కర్ గారు, ఆలయ ఈఓ గారు, ఆలయ సిబ్బంది, టెంపుల్ టీమ్ సభ్యులు, గ్రామ ప్రజలు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో ఆలయ టీమ్ సభ్యులు, స్థానికులు తమ వంతు సహకారం అందించారు.

భక్తుల సహకారంతో విజయవంతంగా పూర్ణాహుతి

నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో ఆలయ యాజమాన్యం, పంతులుగారు, ఆలయ సిబ్బంది, టెంపుల్ టీమ్, గ్రామ ప్రజలు, భక్తుల సహకారం కీలకంగా నిలిచింది. భక్తులందరూ సమష్టిగా

పాల్గొనడంతో పూర్ణాహుతి హోమ కార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో సాగింది. శ్రీ మహిషాసుర మర్దిని దేవి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, సమాజంలో శాంతి, సౌభాగ్యం, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ పూర్ణాహుతి హోమం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించడంతో పాటు, స్థానిక ప్రజల మధ్య భక్తిభావాన్ని, ఐకమత్యాన్ని మరింత పెంపొందించింది.

డంపింగ్ యార్డు ఎత్తివేత జేఏసి గొంతుకగా నిలబడండి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేసిన జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటీ(జేఏసి)

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే

మేడ్చల్ మల్కాజ్గిరి: జవహర్ నగర్ లోని రాంకీ చెత్త డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తూ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఇసియల్, సైనిక్ పురి, పార్టీ కార్యాలయంలో 19-10-2026, సోమవారం రోజున ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారికి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసి నేతలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారికి డంపింగ్ యార్డు వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గత 20 సంవత్సరాలుగా జవహర్ నగర్ రాంకీ డంపింగ్ యార్డు వలన చుట్టూ సుమారు 20 కిలో మీటర్ల పరిధిలో గల కాప్రా, యాప్రాల్, దమ్మాయిగూడ, చెర్లపల్లి, నాగారం, ఘట్ కేసర్, కీసర తదితర ప్రాంతాల్లోని ప్రజలకు ప్రత్యక్షంగా 10 లక్షల మంది, పరోక్షంగా 30 లక్షలమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ప్రతిరోజు డంపింగ్ యార్డు నుండి వెదజల్లుతున్న దుర్గంధం, పొగ, కలుషితమైన భూగర్భ జలాలతో ప్రజలు దీర్ఘకాలిక శ్వాసకోశ, చర్మ వ్యాధులు, క్యాన్సర్, కిడ్నీ వంటి వ్యాధుల బారిన పడి, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఒకకోటి యాభై లక్షలమంది ప్రజలు ఒకరోజు విసర్జించే 10వేల టన్నుల చెత్తను జవహర్ నగర్ లో డంప్ చేయడం వలన వారంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున అకాల మరణాలకు గురౌతున్నారని గుర్తుచేశారు. ఒకవిధంగా రాంకీ సంస్థ ప్రభావిత ప్రాంతాల ప్రజల జీవించే హక్కును కాలరాస్తున్నదని ఎత్తిచూపారు. కార్మికనగర్, అహ్మద్ గూడ, శాంతినగర్, గబ్బిలాలపేట, ఈస్ట్ నందమూరి నగర్, అంబేద్కర్ నగర్ లాంటి జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న100 కాలనీల్లో చిన్నపిల్లలు, వృద్ధులు ఇళ్లలో ఉండలేని దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ డంపింగ్ యార్డును శాస్త్రయమైన పద్ధతిలో శాశ్వతంగా మూసివేసి, బయో-మైనింగ్ ద్వారా శుభ్రపరచాలని, బాధిత ప్రాంతాల ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన స్వచ్ఛమైన తాగునీరు, వైద్య సదుపాయం కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి, డంపింగ్ యార్డు ఎత్తివేత జేఏసి గొంతుకగా నిలబడాలని కోరడం జరిగిందని వెల్లడించారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై కూడ డంపింగ్ యార్డు ప్రభావం తీవ్రంగా ఉందని తెలియజేశారు. ఈపై కార్యక్రమంలో జేఏసి చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్, కోశాధికారి పి.శివబాబు సిపిఐ రాష్ట్ర నాయకులు వి.ఎస్.బోసు, మేడ్చల్ ఇంచార్జ్ దామోదర్ రెడ్డి, కె.దర్మేంద్ర, కో కన్వీనర్స్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గడ్డం సదానందం, టిజేఎస్ బద్రగామి అంజినేయులు, బీఎస్పీ బిర్రు యాకస్వామి, జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మహ్మద్ పాషామియా, టి.కాలేషా, పిఓడబ్ల్యూ(విముక్తి) గడిపె సునీత, టి.ఆర్.వి.ఎస్. మోనార్ దుర్గాప్రసాద్, ఆర్టిఫిషియల్ ఇంగ్లీష్ బోధకులు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

విద్యుత్ పోతలపై చర్యలు సిఎస్

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19: ఎల్-నినో ప్రభావంతో తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా జిల్లా, మండల స్థాయిలోనూ ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించు కోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. ఎల్-నినో నేపథ్యంలో రాష్ట్రం లోని ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులతో సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, ఇప్పటికీ ఎల్ నినో ప్రభావంతో ఏర్పడనున్న తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవడానికి రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించి ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని, ఇదే విరంగా సూక్ష్మ స్థాయిలోనూ తగు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ వ్యవసాయానికి, గృహోపయోగ అవసరాలకు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏవిధమైన పవర్ కట్ విధించడంలేదని అన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని ఇప్పటికే ఆదేశాలు జారీచేశామన్నారు. పగటి పూట అత్యవసర పరిస్థితుల్లో మాత్రం 25 డిగ్రీల పరిమితిలో ఏ. సి లను వాడాలని, సాయంత్రం ఆరు గంటల తర్వాత ఏ.సీ ల వాడకం పూర్తిగా తగ్గించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని థర్మల్ స్టేషన్లలో గరిష్ట స్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, యాదాద్రి థర్మల్ కేంద్రంలో గరిష్ట స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని చేయడానికి ఈ కేంద్రానికి ప్రత్యేకంగా కేటాయించిన 5 గురు స్పెషల్ అధికారులు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎల్-నినో ప్రభావాన్ని తెలియ చేసేందుకు త్వరలో అఖిల పక్ష సమావేశం జరుగుతుందని, అదేవిధంగా క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం కూడా ఉంటుందని సి.ఎస్ తెలిపారు. వ్యవసాయ అవసరాలకు స్థానికంగా ఉండే నీటి వనరులనుండి అక్రమంగా ప్రత్యేకంగా మోటార్లద్వారా నీటిని తోడుతున్నారని, దీనిద్వారా, అధిక లోడ్ పడి స్థానికంగా ట్రాన్స్ ఫార్మర్లు కాలి పోతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు వివరించారు. మంజీరా, సింగూరు ద్వారా నీటి సరఫరా



లేనందున, ఈ జలాశయాలనుండి వచ్చే 110 ఎం. జి.డి ల నీటిని, ప్రత్యామ్నాయ మార్గాలైన మిషన్ భగీరథ నుండి 60 ఎం. జి. డీ లను, కృష్ణా ఇతర సోర్సులా ద్వారా నీటిని తీసుకుంటున్నా మని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో, కేవలం తాగునీటి అవసరాలకుమాత్రమే నిబంధనలను అనుసరించి బోరు బావుల తవ్వకానికి అనుమతించాలని, నిర్మాణ ఇతర పనులకు మాత్రం కొత్తగా బోరుబావుల తవ్వకానికి అనుమతించవద్దని, కేవలం తాగునీటి అవసరాలకు ప్రస్తుతం ఉన్న బోరుబావులను మరింత లోతుగా తవ్వడానికి అనుమతిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. నగరంలో నల్లాలకు అక్రమంగా మోటార్లను బిగించి పెద్ద ఎత్తున నీటిని తోడే విధానంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, హైడ్రా తదితర ఏజెన్సీ లతో కలసి అక్రమ నీటి మోటార్లను ఏరివేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ ఒకటవ తేదీనుండి హైదరాబాద్ నగరంలో నిర్మాణ పనులకు ఎస్.టి.పి ల ద్వారా వచ్చే ట్రీట్మెంట్ వాటర్ ను గ్రీన్ ట్యాంకర్ల ద్వారా అందచేయనున్నట్టు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలో భూ గర్భ జలాల మట్టం గణనీయంగా పడిపోతు న్నందున, తాగునీటికి ఏవిధమైన సమస్య లేకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నామని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అన్నారు. నల్గొండ జిల్లాలో ఉపాధి హామీ పనులను మరింత ముమ్మరంగా చేస్తున్నామని ప్రత్యేక కార్యదర్శి హరిచందన తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వచ్చే జూన్ మాసం వరకు తాగు నీటి సమస్య లేదని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీ.డి.ఎక్కా అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు ప్రణాళికను రూపోంచి అమలు చేస్తున్నామని కార్యదర్శి ఇలంబర్తి చెప్పారు. మహబూబ్ బాద్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు జూన్ వరకు తాగు నీరు అందించాలంటే పాలేరు రిజర్వాయర్ లో నాలుగు టీ.ఎం.సిల జలాలు కావాలని, ప్రస్తుతం ఈ జలాశయంలో రెండు టీ.ఎం.సిల జలాలే ఉన్నాయని ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, మున్సిపల్ శాఖ కార్యదర్శి టీ. కె. శ్రీదేవి, నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సి.ఎం.డి వరుణ్ రెడ్డి, ఎస్. పి .డీ. సీ.ఎల్ సి.ఎం.డి జితేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనం
ఆడపడుచుల బతుకమ్మ సందడితో మార్మోగిన గోడుకొండ్ల (మాల్)

- తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా చింతపల్లిలో బతుకమ్మ వేడుకలు

విజేతలకు బహుమతులు అందజేసిన వద్య రమేష్

చింతపల్లి/మాల్: భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య: తెలంగాణ రాష్ట్ర పండుగ సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని చింతపల్లి మండలం గోడుకొండ్ల (మాల్) గ్రామంలో బతుకమ్మ సంబరాలు అత్యంత ఘనంగా, కన్నుల పండుగగా జరిగాయి. స్థానిక సర్పంచ్ కాశగొని వెంకటయ్య గారి ఆధ్వర్యంలో గ్రామంలోని ఆడపడుచులంతా ఒకచోట చేరి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

గ్రామమంతా బతుకమ్మ సందడి:

ఉదయం నుంచే మహిళలు రంగు రంగుల పూలతో తంగేడు, గునుగు, బంతి పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. గ్రామ మధ్యలో పెద్ద ఎత్తున ఆడబిడ్డలంతా వలయంగా ఏర్పడి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ వేడుకలు సాగాయి.

BRS నాయకులు వద్య రమేష్ హాజరు - ఘన సత్కారం:

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా BRS దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్ గారు హాజరయ్యారు. గ్రామానికి

విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.."తెలంగాణ ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు. బతుకమ్మ పండుగ అంటేనే మన తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక. KCR గారు తెలంగాణ వచ్చాక బతుకమ్మ పండుగకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చి ప్రపంచానికి చాటారు. ఆడబిడ్డలందరూ ఇలా కలిసి ఉండటం సంతోషంగా ఉంది" అని తెలిపారు.

బతుకమ్మ విజేతలకు బహుమతులు:

ఈ సంబరాల్లో భాగంగా నిర్వహించిన అత్యుత్తమ బతుకమ్మ పోటీలలో గెలుపొందిన మహిళలకు BRS నాయకులు వద్య రమేష్ గారు బహుమతులు అందజేసి అభినందించారు. విజేతలకు చీరలు, నగదు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో...

ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు మధు, పోలేపల్లి నరేష్, ఆకుతోట నరసింహా, కాసగొని యాదయ్య, శ్రీను, సిరిపురం హరిబాబు, గ్రామ పెద్దలు, దీ=జా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో వేగం పెంచాలి

- ఆర్థిక సంస్కరణలు, వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక దృష్టి
- నిధుల వినియోగ పురోగతిపై శాఖల వారీగా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19 : ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడానికి వేగం పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. కేటాయింపులకు అనుగుణంగా నిధుల వ్యయాన్ని వేగవంతం చేయడంతోపాటు, నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఆర్థిక శాఖలో సంస్కరణలు, ఆదాయ వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ ప్రోగ్రెస్ సబ్‌ప్లాన్ అమలు, శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, రాష్ట్ర ఆర్థిక నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. కేటాయించిన నిధులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఖర్చయ్యేలా సంబంధిత శాఖలు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం కేటాయించిన నిధుల వినియోగంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సమర్థవంతంగా ఉపయోగపడేలా శాఖలవారీగా వ్యయ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. చట్ట నిబంధనలు, బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా సాధారణ పద్దుల తరహాలోనే ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక పద్దుల కింద కేటాయించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. నిధుల ఖర్చులో ఉన్న అంతరాలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలతో ఆర్థిక శాఖ అధికారులు ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి, ఖర్చుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు ముందుగా ఖర్చులో ఎక్కువ గ్యాప్ ఉన్న మొదటి ఐదు శాఖలు వ్యవసాయం, వైద్యం, ఇంధనం, పురపాలక, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమం, పరిశ్రమలు, గిరిజన సంక్షేమ, తరువాత క్రమంలో ఇతర శాఖల కార్యదర్శులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖలకు కేటాయించిన నిధులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, మిగిలిన నిధుల వినియోగానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించి, నివేదిక రూపొందించాలని సూచించారు.

ఆర్థిక సంస్కరణలతో ఆదాయ వనరుల పెంపు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతోపాటు, అదనపు ఆదాయ మార్గాలను గుర్తించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ, వ్యయ నియంత్రణ, నిధుల సద్వినియోగం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరుల లభ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆర్థిక శాఖలో అమలు చేస్తున్న సంస్కరణలు, ప్రభుత్వ ఆదాయ వనరుల సమీకరణకు చేపడుతున్న చర్యలు, రుణాల పునర్వ్యవస్థీకరణపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ దీర్ఘకాలిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.

నిపుణుల సలహాలతో మెరుగైన ఆర్థిక నిర్వహణ

ఆర్థిక నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించేందుకు అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు, ఆర్థిక రంగ నిపుణుల సేవలను వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. నిపుణుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులు, నిధుల వ్యయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు మధ్య సమన్వయం ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. సంక్షేమానికి కేటాయించిన నిధులు అర్హులైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా వినియోగం కావడంతోపాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ అవసరమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫైనాన్స్, ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ సిక్తా పట్నాయక్‌తో పాటు ఇతర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

- మహిళా సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19 : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. దసరా పండుగ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర సహకార స్ఫూర్తిని మరింత బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత

మహిళల సంక్షేమం, ఆర్థిక స్వయం స్వావలంబన, ఆత్మగౌరవానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న మహాలక్ష్మి పథకం, అర్హులైన కుటుంబాలకు రూ. 500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు కుటుంబాలకు తోడ్పాటునందిస్తున్నాయని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, ఉపాధి అవకాశాలను విస్తరించడం, మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలి

విజయదశమి పండుగ ప్రజలందరిలో ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

పారదర్శక రెవెన్యూ సేవలు, రైతులకు చట్టబద్ధమైన భూ హక్కులు

- భూవివాదాల శాశ్వత పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం
- భూభారతితో ఏళ్లనాటి భూ సమస్యలకు పరిష్కారం
- 34 నెలల్లో 12.40 లక్షల పాస్‌బుక్కుల జారీ
- సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19: ప్రజలకు మెరుగైన, పారదర్శక రెవెన్యూ సేవలు, రైతులకు చట్టబద్ధమైన భూ హక్కులు, భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలోని పెద్దల నిర్లక్ష్యం, నిర్వాకం, స్వార్థపూరిత నిర్ణయాల వల్ల పదేళ్లలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అస్థవ్యస్తమైందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు సలహాల మేరకు రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. భూభారతి చట్టం అమలు, రైతులకు పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన భూముల రీ-సర్వే, భూ సమస్యల పరిష్కారం, ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయాల అమలు తీరును సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో మరింత బాగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజలు కోరిన భూవివాదాలు లేని తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏప్రిల్ 14, 2025 నుంచి ఇప్పటి వరకు 5,68,858 పాస్ బుక్కులు జారీ చేశామని అలాగే ఈ చట్టానికి ముందు 6,71,508 మొత్తం ఈ 34 నెలల్లో 12,40,366 పాస్ బుక్‌లను రైతులకు అందజేయడం జరిగిందని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా రీ-సర్వే ద్వారా పరిష్కారం చూపుతున్నామన్నారు. కొన్ని దశాబ్దాలుగా భూమిని సాగు చేస్తున్నా రికార్డుల్లో హక్కులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమై ఇబ్బందులు పడుతున్న రైతులకు తమ ప్రభుత్వం అండగా నిలిచి సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం, నారాయణపురం రెవెన్యూ గ్రామంలో రీ-సర్వే నిర్వహించి గిరిజనులు, గిరిజనేతరుల సమస్యను పరిష్కరించి 906 మంది రైతులకు 1,600 ఎకరాలకుపైగా హక్కులు కల్పించామన్నారు. సూర్యాపేట జిల్లా

నూతనకల్, మద్దిరాల మండలాలలో 15 గ్రామాలల్లో రీ-సర్వే ద్వారా 2,400 మంది రైతులకు 3,450ఎకరాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో పట్టాదారు పాస్‌బుక్‌లతో రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా, ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం లభించిందన్నారు. అలాగే ములుగు జిల్లా ముల్కాపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, అశ్వరావుపేట, దమ్మపేట, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలాల్లో ఈ రీసర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయా ప్రాంతాల్లో దశాబ్దాలుగుఆ కొనసాగుతున్న సమస్యకు పరిష్కరించి త్వరలోనే హక్కుదారులకు పాస్‌బుక్కులు అందిస్తామన్నారు. ఇదే పద్ధతిలో ఇతర ప్రాంతాల్లో కూడా సర్వే నిర్వహించి దశాబ్దాలుగా భూమిపై హక్కుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు హక్కులు కల్పించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాకోణంలో రెవెన్యూ శాఖలో ప్రభుత్వం తీసుకుంటున్న విధాన పరమైన నిర్ణయాలు, ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు జరిగినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని అన్నారు. జనగామ జిల్లాలో ఫుడ్ పార్క్ ఏర్పాటుపై ఆ జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ సెక్రటరీ డి.ఎస్.లోకేష్ కుమార్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంత జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తదితరులు పాల్గొన్నారు.

సాయి సన్నిధిలో ఘనంగా దుర్గాదేవి అవతార వేడుకలు
108 కలశాలతో సాయినాథునికి చందనాభిషేకం

- శరన్నవరాత్రుల్లో ఆధ్యాత్మిక శోభ - చింతపల్లి సాయిమందిరంలో నవదుర్గా హోమం, కుంకుమార్చన. 108వ పుణ్యతిథి ఉత్సవాల వేళ సాయి భక్తుల భక్తి పారవశ్యం

దేవరకొండ, చింతపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య: శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా చింతపల్లి శ్రీ సాయి మందిరంలో "శ్రీ దుర్గాదేవి అవతారం" వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో నవదుర్గా హోమం, కుంకుమార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ హోమం నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన చేశారు.

108 కలశాలతో సుగంధ చందనాభిషేకం:

అదేవిధంగా 108వ పుణ్యతిథి (సమాధి) ఉత్సవాల సందర్భంగా శ్రీ సాయినాథుల వారికి 108 కలశాలతో సుగంధ చందనాభిషేకం నిర్వహించారు. సుగంధ ద్రవ్యాలతో, చందనంతో స్వామివారికి అభిషేకం చేయడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో వేగం పెంచాలి

- ఆర్థిక సంస్కరణలు, వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక దృష్టి
- నిధుల వినియోగ పురోగతిపై శాఖల వారీగా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19 : ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడానికి వేగం పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. కేటాయింపులకు అనుగుణంగా నిధుల వ్యయాన్ని వేగవంతం చేయడంతోపాటు, నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఆర్థిక శాఖలో సంస్కరణలు, ఆదాయ వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ ప్రోగ్రెస్ సబ్‌ప్లాన్ అమలు, శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, రాష్ట్ర ఆర్థిక నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. కేటాయించిన నిధులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఖర్చయ్యేలా సంబంధిత శాఖలు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం కేటాయించిన నిధుల వినియోగంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సమర్థవంతంగా ఉపయోగపడేలా శాఖలవారీగా వ్యయ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. చట్ట నిబంధనలు, బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా సాధారణ పద్దుల తరహాలోనే ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక పద్దుల కింద కేటాయించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. నిధుల ఖర్చులో ఉన్న అంతరాలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలతో ఆర్థిక శాఖ అధికారులు ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి, ఖర్చుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు ముందుగా ఖర్చులో ఎక్కువ గ్యాప్ ఉన్న మొదటి ఐదు శాఖలు వ్యవసాయం, వైద్యం, ఇంధనం, పురపాలక, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమం, పరిశ్రమలు, గిరిజన సంక్షేమ, తరువాత క్రమంలో ఇతర శాఖల కార్యదర్శులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖలకు కేటాయించిన నిధులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, మిగిలిన నిధుల వినియోగానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించి, నివేదిక రూపొందించాలని సూచించారు.

ఆర్థిక సంస్కరణలతో ఆదాయ వనరుల పెంపు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతోపాటు, అదనపు ఆదాయ మార్గాలను గుర్తించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో

వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ, వ్యయ నియంత్రణ, నిధుల సద్వినియోగం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరుల లభ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆర్థిక శాఖలో అమలు చేస్తున్న సంస్కరణలు, ప్రభుత్వ ఆదాయ వనరుల సమీకరణకు చేపడుతున్న చర్యలు, రుణాల పునర్వ్యవస్థీకరణపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ దీర్ఘకాలిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.

నిపుణుల సలహాలతో మెరుగైన ఆర్థిక నిర్వహణ

ఆర్థిక నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించేందుకు అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు, ఆర్థిక రంగ నిపుణుల సేవలను వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. నిపుణుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులు, నిధుల వ్యయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు మధ్య సమన్వయం ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. సంక్షేమానికి కేటాయించిన నిధులు అర్హులైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా వినియోగం కావడంతోపాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ అవసరమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫైనాన్స్, ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ సిక్తా పట్నాయక్‌తో పాటు ఇతర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పాలకుర్తి సర్కిల్ ప్రజలకు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపిన

పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ భారత్ సుమన్

భవిష్యత్ ప్రజాపాలన అక్టోబర్19 పాలకుర్తి: ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దసరా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.

ఉల్లిపాయ శివుడు

ఉల్లిపాయ, టమాటా, బంగాళదుంప, ఎంతో స్నేహంగా ఉండేవి. ఒకరోజు ఆ మూడు కలిసి నది స్నానము చేసి శివాలయంకు వెళ్ళి శివున్ని దర్శించుకుందాం అని బయలుదేరాయి. దారిలో ఎదురుగా ఒక ఎద్దుల బండి వస్తున్నది చూడకుండా నడుస్తున్న టమాటా బండి చక్రాల కింద పడి నలిగిపోయింది. ఆ బాధను తట్టుకోలేని స్నేహితులు ఉల్లిపాయ, బంగాళదుంప బోరున ఏడ్చాయి. కొంత సమయం తరువాత బాధను దిగమింగుకొని ముందుకు నడవసాగాయి. కొంత దూరం నడిచిన తర్వాత పక్కనున్న కొండపై నుండి ఒక బండరాయి జారి బంగాళాదుంపపై పడినది. బంగాళాదుంప చితికిపోయింది. అది చూసి ఒంటరైన ఉల్లిపాయ బోరున విలపించింది. ఏడుస్తూనే శివాలయం చేరుకుంది. గుడిలోని శివలింగాన్ని చూస్తూ మైమరచి ఏడుస్తూ సోమసిల్లి పడిపోయింది. కొంత సేపటి తర్వాత శివుడు ప్రత్యక్షమై "ఓ ఉల్లిపాయ! లేవు నీ బాధకు కారణం ఏంటి, ఎందుకు ఏడుస్తున్నావు" అని శివుడు అడిగాడు.

తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

- **కలలకు పుట్టినిల్లు తెలంగాణ**

రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19 : కలలకు పుట్టినిల్లు తెలంగాణ అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. ఆదివారం ట్యాంక్ బండ్ పై సద్దుల బతుకమ్మ ఉత్సవ వేడుకల్లో గవర్నర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణలోని సోదర సోదరీమణులకు, దేశ విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సుసంపన్న సాంస్కృతిక వారసత్వానికి, నారీ శక్తికి, ప్రకృతి పట్ల మనకున్న ప్రగాఢమైన భక్తికి సజీవ ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించే బతుకమ్మ మన ఉనికికి ఆధారమైన మానవునికి, ప్రకృతికి మధ్య గల విడదీయరాని బంధాన్ని గుర్తుచేస్తుందని ఆయన వివరించారు. తరతరాలుగా ఈ అమూల్యమైన సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్న తల్లులు, సోదరీమణుల సృజనాత్మకత, అంకితభావం ఎంతో ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. పూలను దైవ స్వరూపంగా భావించి పూజించే ఈ విశిష్ట పండుగ ప్రకృతిని గౌరవించడమే మానవ జీవిత భవిష్యత్తు అని సమాజానికి చాటిచెబుతుందని ఆయన తెలిపారు. ఎల్ నినో వంటి ప్రపంచ వాతావరణ సవాళ్లు, ప్రకృతి వైపరీత్యాలు ఎదురవుతున్న ప్రస్తుత తరుణంలో ప్రకృతి పట్ల మన బాధ్యత మరింత పెరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైందని, ఇది మనకు ఒక స్పష్టమైన హెచ్చరిక అని ఆయన గుర్తుచేశారు. ప్రకృతి సమతుల్యతలో వచ్చిన ఈ మార్పును గమనించకుండా సహజ వనరులను విచక్షణారహితంగా వినియోగిస్తే తీవ్రమైన జల సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. బతుకమ్మ పండుగ వేళ ప్రకృతిని, దాని అత్యంత విలువైన వనరైన నీటిని సంరక్షించుకోవడమే నిజమైన దైవారాధన అని ఆయన ఉద్ఘాటించారు. నీటి సంరక్షణను కేవలం ప్రభుత్వ బాధ్యతగా మాత్రమే పరిగణించకుండా, ప్రతి పౌరుడు తన ప్రథమ కర్తవ్యంగా స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీటి ఎద్దడి తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా, తక్షణమే నీటి వృధాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆయన కోరారు. వర్షపు నీటి సంరక్షణ (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్), చెరువుల పరిరక్షణ, భూగర్భ జలాల పునర్భరణ ప్రస్తుత కాలానికి అత్యంత ఆవశ్యకమని ఆయన నొక్కిచెప్పారు. ప్రస్తుత నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ పద్ధతుల్లో తగిన మార్పులు తీసుకురావాలని ఆయన రైతు సోదరులను ప్రత్యేకంగా అభ్యర్థించారు. అధిక నీరు అవసరమయ్యే పంటల స్థానంలో తక్కువ నీటితో పండే, స్థానిక వాతావరణానికి అనుకూలమైన పంటలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన రైతులకు సూచించారు. బతుకమ్మ పండుగ యొక్క అంతఃసూత్రాన్ని ఆచరిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని, రాబోయే తరాల సురక్షితమైన, సమృద్ధికరమైన భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా సాధికారత, సామాజిక సామరస్యం, ప్రకృతి ప్రేమను ప్రోత్సహించే ఈ మహత్తర సందర్భంలో ప్రజలందరికీ బతుకమ్మ, నవరాత్రి, విజయదశమి పండుగల శుభాకాంక్షలు అందజేశారు. గౌరీ దేవి కటాక్షంతో తెలంగాణలోని ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆయన ప్రార్థించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క పండుగ యొక్క విశిష్టత పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా–శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్, జర్మనీ కాన్సుల్ జనరల్ అమితా దేశాయ్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ ఐఏఎస్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, టి ఎస్ ఎస్ చైర్మన్ వెన్నెల గద్దర్, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, టి ఎస్ ఎస్ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ మంగతాయారు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సినీ నటులు విజయ్ దేవరకొండ రష్మిక, కళాబృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన లేని తెలివి

ఒక ఊరిలో నలుగురు స్నేహితులు ఉన్నారు. వారు విజ్ఞానంతో పాటు తమ పోషణ కోసం ఇతర కళలను నేర్చుకోవడానికి బయలు దేరారు. వారు ఒక గొప్ప యోగికి సేవలు చేసి ఆయిన అనుగ్రహంతో కొన్ని మానసిక శక్తులను,విధ్యలను నేర్చుకున్నారు. నలుగురిలో ఒకడికి విరిగిన యముకలను జత చేసే శక్తి అబ్బింది. రెండోవాడు తగిలిన గయాలను మాన్పించే శక్తిని నేర్చుకున్నాడు. మూడోవాడు రక్తనాళాలలో రక్తాన్ని ప్రసరింపజేయగల నేర్పును పొందాడు. నాలుగవ వాడు ప్రాణం పోసే విధ్యను సాధించాడు. ఈ నలుగురు నాలుగు దివ్య శక్తులను పొందగలిగారు. ఆ తరువాత గురువు గారి వాద్ధ సెలవు తీసుకొని వారు ఇంటి ముఖం పట్టారు. వూరు చేరడానికి అడవి గుండా పోవాల్సివచ్చింది. క్రూర మృగాలకు ఆలవాలమయిన ఆ అడవిలో నలుగురు కలిసి ఒక చచ్చిన సింహాన్ని చూశారు. తమ శక్తులను ఉపయోగించి, ఈ సింహాన్ని బ్రతికించాలనే కోరిక వారిలో కలిగింది. 'ఇది క్రూర జంతువు దీన్ని బ్రతికించితే అది మనలను చంపుతుంది' అని ఒకడు చెప్పాడు. అందుకు ఇంకొకడు 'మనము దీన్ని బ్రతికించాము, కాబట్టి మనలను ఏమి చేయదు' అని పని ప్రారంభించారు. ఈ సింహాన్ని బ్రతికించితే అది మనలను చంపుతుంది అన్నవాడు చచ్చిన సింహం ఎముకలను జోడించి, ప్రక్కనే ఉన్న చెట్టు ఎక్కి కూర్చున్నాడు. రెండవ వాడు గాయాలను మానేలా చేశాడు. మూడోవాడు అబ్బిన విద్య రక్త ప్రసరణ కలుగజేశాడు. ఇప్పుడు నాలుగోవాడి వంతు వచింది.వాడు తనవిద్యను ఉపయోగించి ఆ సింహానికి ప్రాణం పోసాడు. ఫలితంగా మళ్ళీ ప్రాణం వచ్చిన సింహం ఆ ముగ్గురిపై విరుచుకుపడి వారిని ఆహారంగా భుజించింది.

సింగరేణి అధికారులకు దసరా కానుక

- **అధికారుల విజ్ఞప్తిని నెరవేర్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**
- **కోలిండియా తరహా వేతనాల పెంపునకు సింగరేణి ఉత్తర్వులు జారీ**
- **ఎగ్జిక్యూటివ్ క్యాడర్-1 నుంచి 7 వరకు సుమారు 1,800 మందికి ప్రయోజనం**
- **సెప్టెంబర్ 25 వ తేదీ నుంచి ఆర్థిక ప్రయోజనాలు వర్తింపు**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19 : ?సింగరేణి అధికారుల చిరకాల విజ్ఞప్తిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ నెరవేరింది. కోలిండియా తరహా వేతనాలను అమలు చేస్తూ సింగరేణి యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ఎగ్జిక్యూటివ్ క్యాడర్--1 నుంచి ఎగ్జిక్యూటివ్ క్యాడర్--7 వరకు ఉన్న సుమారు 1,800 మంది అధికారులకు ప్రయోజనం చేకూరనుంది. సవరించిన బేసిక్ వేతనాలు 2017 జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయి. అయితే, ఆర్థిక ప్రయోజనాలు సింగరేణి బోర్డు ఆమోదం తెలిపిన సెప్టెంబర్ 25, 2026 నుంచి వర్తిస్తాయి. ఈ పెరిగిన వేతనాలను అక్టోబరు నెల జీతాల నుంచి చెల్లించనున్నారు. సవరించిన వేతనాల అమలుకు సంబంధించి సంస్థ డైరెక్టర్ (పర్సనల్) శ్రీ గౌతమ్ పోట్రు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

కొత్త వేతనాల ప్రకారం అధికారుల బేసిక్ వేతనాలు ఇలా ఉంటాయి:

క్యాడర్	పాత బేసిక్	కొత్త బేసిక్ వేతనం
E-1	రూ.40,000	రూ.60,000
E-2	రూ.50,000	రూ.70,000
E-3	రూ.60,000	రూ.80,000
E-4	రూ.70,000	రూ.90,000
E-5	రూ.80,000	రూ.1,00,000
E-6	రూ.90,000	రూ.1,20,000
E-7	రూ.1,00,000	రూ.1,20,000

కోలిండియాలో వేతన అసమానతల నేపథ్యంలో, మహారత్న సంస్థల వేతన విధానాన్ని తమకు అమలు చేయాలని కోలిండియా అధికారులు కోరారు. ఆ ప్రతిపాదనకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోలిండియా యాజమాన్యం ఆమోదం తెలిపాయి. అదే విధానాన్ని సింగరేణిలోనూ అమలు చేయాలని సంస్థ అధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన శ్రీ భట్టి విక్రమార్క దసరాలోపు అధికారులకు శుభవార్త అందేలా చర్యలు తీసుకోవాలని ఈ ఏడాది జులైలో సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం ఈ అంశంపై సింగరేణి యాజమాన్యం కమిటీని ఏర్పాటు చేసి, దాని నివేదిక ఆధారంగా బోర్డు ఆమోదంతో వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకున్నారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, ఇచ్చిన హామీని నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్కకు సింగరేణి అధికారుల సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ఇంధన అవసరాల కోసం మరింత అంకితభావంతో బొగ్గు ఉత్పత్తి చేసి, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవుతామని పేర్కొన్నారు.

ఇటీవలే కార్మికులకు 596 కోట్ల బోనస్...

ఇటీవలే దసరా సందర్భంగా సింగరేణిలోని దాదాపు 39 వేల మంది కార్మికులకు, ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం తీపి కబురుగా 596 కోట్ల రూపాయల బోనస్ అందించిన విషయం తెలిసిందే. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క సింగరేణి లోని కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించి వారికి రూ.5,500 చొప్పున బోనస్ ను ప్రకటించారు. తాజాగా అధికారులకు వేతన సవరణపై ఉత్తర్వులు వెలువడటం విశేషం.

ఎంపీ వద్దిరాజు దసరా సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19: దసరా (విజయదశమి) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.హింధువుల ముఖ్యమైన పండుగల్లో ఇదొకటని,ఈ సందర్భంగా శక్తి స్వరూపిణి దుర్గామాతను కొలుస్తూ దేవీ నవ శరన్నవరాత్రోత్సవాలను ఘనంగా జరుపుకుంటామని, భక్తులు మాలలు ధరించి నిష్ఠతో అమ్మ వారికి పూజలు చేస్తారన్నారు. శ్రీరామచంద్రుడు రాక్షసుల రాజు రావణుడిని అంతమొందించిన శుభదినాన్ని గుర్తు చేసుకుంటూ విజయదశమి పండుగను జరుపుకోవడం అనాది నుంచి ఆనవాయితీగా వస్తున్నదని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.అలాగే, పాండవులు 12 ఏళ్ల వనవాసం,ఒక సంవత్సరం అజ్ఞాతవాసం ముగించుకుని శమీ వృక్షం(జమ్మి చెట్టు) పై తాము దాచిపెట్టిన ఆయుధాలను తిరిగి చేతబట్టినది కూడా విజయదశమి నాడే అని మనకు పురాణాలు చెబుతున్నాయన్నారు. ఆయుధ పూజ చేసి జమ్మిచెట్టు చుట్టూ ప్రదక్షిణలు గావించి మనసులో ఉన్న కోరికను నెరవేర్చాలంటూ మొక్కడం,పాలపిట్టను దర్శించుకోవడం మన ఆచారమని ఎంపీ రవిచంద్ర వివరించారు.బతుకమ్మ,దసరా పర్వదినాలను పురస్కరించుకుని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల తన పాలనలో పేద వర్గాల వారికి దుస్తులను బహుకరించేవారని ఆయన చెప్పారు.దసరాను తెలంగాణ ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సరదాగా, సంతోషంగా జరుపుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.విజయదశమి సందర్భంగా రాష్ట్ర వాసులతో పాటు దేశ విదేశాల్లో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గామాత కరుణాకటాక్షాలతో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలి,చెడు నశించిపోవాలి: ఎంపీ వద్దిరాజు

శక్తి స్వరూపిణి దుర్గామాత కరుణాకటాక్షాలతో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి మహానేత కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వేడుకున్నారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు జీవించాలని ఆయన ఆకాంక్షించారు.చెడు నశించిపోయి తెలంగాణ ప్రజలందరికి విజయాలు చేకూరాలని,వానలు విస్తారంగా కురిసి కరువు కాటకాలు పోయి రాష్ట్రం,ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఎంపీ వద్దిరాజు దుర్గామాతను ప్రార్థించారు.

చెడుపై మంచి సాధించిన గెలుపు, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక జరుపుకునే

విజయదశమి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. దసరా పండుగ మనకు ధైర్యం, ధర్మం, సత్యం, ఐకమత్యం, ఆత్మవిశ్వాసం వంటి గొప్ప విలువలను బోధిస్తుందని పేర్కొన్నారు. మనలోని అహంకారం, అసూయ, ద్వేషం, అన్యాయం వంటి చెడు లక్షణాలను తొలగించుకుని, ప్రేమ, కరుణ, సోదరభావం, మానవత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ పండుగ సందేశమిస్తోందని అన్నారు. ఈ విజయదశమి ప్రతి ఇంటా ఆనందాల పూలు పూయించాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రాక్షసుడైన మహిషాసురుడిని సంహరించి దుష్టశక్తులపై విజయం సాధించిన అమ్మవారి శక్తిని, శ్రీరాముడు రావణాసురుడిపై సాధించిన విజయాన్ని ఈ పర్వదినం మనకు గుర్తుచేస్తుందన్నారు. తెలంగాణలో దసరా సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు చేయడం, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకోవడం ప్రత్యేక సంప్రదాయమని గుర్తు చేశారు. ఈ ఆచారం ప్రకృతిని ప్రేమించాలని, పెద్దలను గౌరవించాలని చాటిచెబుతుందని అన్నారు.

ప్రతి ఒక్కరూ అంబ భవానీ ఆశీర్వాదం పొందాలి

దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ/నేరడిగొమ్ము భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య : పెద్దమినిగల్ ప్రతి ఒక్కరూ అంబ భవానీ అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలోని అంబ భవానీ దేవాలయాన్ని సందర్శించిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, మాజీ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కేతావత్ రవీందర్,నీల రవికుమార్,అరేకంటి రాములు,

పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ ఎంపీపీ పద్మ హన్మ నాయక్, చింతపల్లి సుభాష్, ముత్యాల సర్వయ్య, యాసాని రాజవర్ధన్ రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, దీపా సైలెందర్ రెడ్డి, పల్స వెంకటయ్య, బషీర్, రమావత్ తులసీరాం, రామావత్ దామోదర్,వడత్య బాలు,అరేకంటి విజయ్,కుంభం అంకాలు, కుంటిగోర్ల నాగరాజు, భారత్, తరుణ్,నిరంజన్, చిత్రం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ 10వ వార్డులో దుర్గామాత సన్నిధిలో ఢిల్లీ రమేష్

ప్రజల సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు బ్రహ్మగిరిలో దుర్గామాతను దర్శించుకుని

- **వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో దుర్గామాత దర్శనం - భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన ఢిల్లీ రమేష్**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య : దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు బ్రహ్మగిరిలో ఉన్న శ్రీ శ్రీ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానంలో కొలువుదీరిన దుర్గామాతను ప్రముఖులు ఢిల్లీ రమేష్ గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ రమేష్, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, దేవరకొండ పట్టణం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.

పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో 10వ వార్డు గౌరవ అధ్యక్షులు చేపూరి భీష్మాచారి, ప్రధాన కార్యదర్శి వింజమూరు బ్రహ్మచారి, కోశాధికారి కూరెళ్ల ఇంద్రాచారి, మహేశ్వరం వేణుగోపాలాచారి, గన్నోజు సంతోష్, తల్లోజు ఆంజనేయాచారి, చోల్లేటి మణికంఠాచారితో పాటు దుర్గామాత యూత్ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ దసరా వైభవం ప్రపంచ దేశాలకు ఆదర్శం కావాలి

- **దుర్గామాత ఆలయంలో సురేష్ నాయక్ ఇస్లావత్ ప్రత్యేక పూజలు**
- **అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి.. ప్రతి ఇంటా ఆనందం, ప్రతి హృదయంలో మానవత్వం వెల్లివిరియాలి**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పరిధిలోని: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, ధర్మం వైపు నిలబడాలనే సందేశాన్ని అందించే విజయదశమి దసరా పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని బంజారా సేవాదళ్ తెలంగాణ ప్రతినిధి సురేష్ నాయక్ ఇస్లావత్ ఆకాంక్షించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని చంపాపేట్ సమీపంలోని దుర్గామాత ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి వెల్లివిరియాలని ప్రార్థించారు.

పండుగల వైభవంతో ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి చాటాలి

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సురేష్ నాయక్ ఇస్లావత్ ఆకాంక్షించారు. బతుకమ్మ, బోనాలు, విజయదశమి వంటి పండుగలు తెలంగాణ ప్రజల జీవన విధానానికి, సంప్రదాయాలకు, భక్తి విశ్వాసాలకు ప్రతిబింబాలని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూ భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణలో పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించే, కుటుంబ బంధాలను బలోపేతం చేసే, సమాజంలో ఐక్యతను చాటిచెప్పే గొప్ప సందర్భాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ పరస్పర గౌరవంతో, సోదరభావంతో పండుగలను జరుపుకుంటూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మన సంప్రదాయాల్లోని గొప్పతనం, మన సంస్కృతిలోని ఔన్నత్యం, మనుషుల మధ్య ఉండే ఆప్యాయత ప్రపంచానికి స్ఫూర్తినిచ్చేలా ఉండాలని తెలిపారు. తెలంగాణ పండుగల వైభవం రాష్ట్ర సరిహద్దులను దాటి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరినీ ఒక్కటిగా కలిపే సాంస్కృతిక వారధిగా నిలవాలని ఆకాంక్షించారు.

చెడుపై మంచి విజయం.. ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

విజయదశమి పండుగ ధర్మానికి, న్యాయానికి, సత్యానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేస్తుందని సురేష్ నాయక్ ఇస్లావత్ పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ, నిజాయితీతో పనిచేస్తూ, కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత విజయంతోపాటు సమాజ శ్రేయస్సుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతరుల పట్ల ప్రేమ, గౌరవం, సహానుభూతి కలిగి ఉండాలని తెలిపారు. అసూయ, ద్వేషం, వివక్షకు దూరంగా ఉంటూ మానవత్వానికి పెద్దపీట వేయాలని సూచించారు. ప్రతి మనిషి హృదయంలో మంచితనం వికసించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దసరా స్ఫూర్తి ప్రతి కుటుంబంలో నూతన ఆశలను నింపాలని, యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని, సమాజంలో సేవాభావాన్ని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. పండుగ అందించే సానుకూల సందేశాన్ని జీవితంలో ఆచరిస్తూ శాంతియుతమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సర్వమత సామరస్యమే తెలంగాణ బలం

భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పతనమని, అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ కలిసిమెలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని సురేష్ నాయక్ ఇస్లావత్ పేర్కొన్నారు. పండుగలు ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచాలని, మతం, కులం, ప్రాంతం అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరూ మానవత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి, సోదరభావం, సామరస్యం మరింత బలపడాలని, ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన జీవనం లభించాలని తెలిపారు. ప్రజల మధ్య పరస్పర సహకారం పెరిగినప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పండుగల సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకోవడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, ఆపదలో ఉన్న

కుటుంబాలకు అండగా నిలవడం వంటి కార్యక్రమాలు సామాజిక బంధాలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తెలంగాణ ప్రజల ఐక్యత, ఆతిథ్య గుణం, సంప్రదాయాల పట్ల గౌరవం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. శాంతియుత జీవనం, పరస్పర గౌరవం, సామాజిక బాధ్యత మన రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులుగా నిలవాలని పేర్కొన్నారు.

ప్రతి ఇంటా సంతోషం.. ప్రతి కుటుంబానికి అభివృద్ధి

రాష్ట్రంలోని రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని, కార్మికుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని, మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సురేష్ నాయక్ ఇస్లావత్ ఆకాంక్షించారు. పేదలు, బలహీన వర్గాలు, నిరుపేద కుటుంబాలు కూడా పండుగ ఆనందాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. పండుగలోని అసలైన ఆనందం మన కుటుంబంతో సంతోషంగా గడపడమే కాకుండా, ఇతరుల జీవితాల్లోనూ వెలుగులు నింపడంలో ఉందని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, చదువుకోవాలనే తపన ఉన్న పేద విద్యార్థులను ప్రోత్సహించడం, వృద్ధులకు తోడుగా నిలవడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని మరింత పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

యువతకు విజయదశమి స్ఫూర్తి మార్గదర్శకం కావాలి

యువత దేశానికి, రాష్ట్రానికి భవిష్యత్తు శక్తి అని సురేష్ నాయక్ ఇస్లావత్ పేర్కొన్నారు. యువత మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. విద్య, ఉపాధి, సామాజిక సేవ, సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకుని కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమలోని ప్రతికూల ఆలోచనలను అధిగమించి, సానుకూల దృక్పథంతో కొత్త లక్ష్యాల దిశగా అడుగులు వేయాలని తెలిపారు. యువతలో సేవాభావం, దేశభక్తి, సామాజిక బాధ్యత పెరిగితే తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో పండుగల ఆనందం రెట్టింపు

పండుగల ఆనందాన్ని ఆస్వాదించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సురేష్ నాయక్ ఇస్లావత్ ఆకాంక్షించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలను నాటడం, ప్రకృతిని కాపాడడం వంటి మంచి అలవాట్లను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పర్యావరణ హితమైన పండుగల నిర్వహణ ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. పండుగల సందర్భంగా ప్రజల భద్రత, రహదారి నియమాల పాటింపు, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆనందోత్సాహాల మధ్య ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షమైన తెలంగాణ

చంపాపేట్ సమీపంలోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సురేష్ నాయక్ ఇస్లావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దసరా, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి సాధించాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, రాష్ట్ర ప్రజల ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మన సంస్కృతిని గౌరవిస్తూ, మానవత్వాన్ని ఆచరిస్తూ, సోదరభావంతో ముందుకు సాగినప్పుడే పండుగల అసలైన స్ఫూర్తి నెరవేరుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరి ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరియాలి.. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలి.. ప్రతి హృదయంలో మానవత్వం పరిమళించాలి.. ఐక్యత, శాంతి, సౌభాగ్యాలతో తెలంగాణ రాష్ట్రం ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి.. ఇదే విజయదశమి పర్వదినాన అమ్మవారిని కోరుకున్న ప్రార్థన అని సురేష్ నాయక్ ఇస్లావత్ ఆకాంక్షించారు.

అపర్ణ ఎలిక్సిర్ విల్లాస్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

నార్సింగి, అక్టోబర్ 19: రంగారెడ్డి జిల్లా పుప్పాలగూడలోని అపర్ణ ఎలిక్సిర్ విల్లాస్ వెనుక సర్వీస్ రోడ్డు సమీపంలో చెట్టు కింద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో సుమారు 55-60 ఏళ్ల వయసున్న వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు నార్సింగి పోలీసులు తెలిపారు. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో సుమారు 10-12 రోజుల క్రితమే మరణించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. భద్రతా సిబ్బంది నుంచి సమాచారం అందుకున్న అపర్ణ ఎలిక్సిర్ విల్లాస్ పర్యవేక్షకుడు కొత్తపల్లి సుధాకర్ బాబు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు అర్ధచేతుల చొక్కా, నిక్కరు ధరించి, నడుముకు నీలం రంగు లుంగీ కట్టుకుని ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడి వివరాలు, మరణానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసినవారు

లేదా సంబంధిత సమాచారం ఉన్నవారు పోలీసులను సంప్రదించాలని కోరారు.

సమాచారం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

- 8712663119
- 8712566984

నార్సింగి పోలీస్ స్టేషన్
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

- **చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ.. ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
- **ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాల అమలు ఆగదు**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంతరాయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**
- **పాలేరు నియోజకవర్గం కూసుమంచిలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్‌లి 19 : తెలంగాణలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని, చివరి అర్హుడైన లబ్ధిదారుడికి కూడా న్యాయం జరిగే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం కూసుమంచి మండలానికి చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఆకర్షణీయమైన ప్రకటనలు, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వాల తరహాలో కాకుండా, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. నగరంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాల్లో నివసించే అర్హులైన పేద కుటుంబాలకు కూడా విడతలవారీగా ఇళ్లుమంజూరు చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.30 లక్షల నుంచి 2.40 లక్షల వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఆర్థికపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయబోదని మంత్రి స్పష్టం చేశారు. మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు

మంజూరు చేస్తామని, ఎన్ని విడతలు అవసరమైనా పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, మంజూరులో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల ద్వారా పేదలు, రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, హౌసింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి బాలాజీ తండా వాసుల భక్తి యాత్ర
దసరా ముందు తుల్జాపూర్‌లో తుల్జా భవానికి ప్రత్యేక పూజలు

- **ఏటా ఆనవాయితీగా తుల్జా భవాని దర్శనం - మహారాష్ట్రకు తరలివెళ్లిన గ్రామస్తులు తుల్జాపూర్‌కు బాలాజీ తండా భక్తులు - అమ్మవారి దర్శనంతో దసరా వేడుకలకు శుభారంభం**

చింతపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్దు: చింతపల్లి మండలంలోని బాలాజీ తండా గ్రామ పంచాయతీ వాసులకు దసరా పండుగ అంటే ముందుగా తుల్జా భవాని దర్శనమే. ప్రతి ఏటా దసరా పండుగకు మూడు నాలుగు రోజుల ముందే గ్రామస్తులంతా కలిసి మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తుల్జాపూర్ లో కొలువైన తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

అదే ఆనవాయితీ కొనసాగింపు:

అదే ఆనవాయితీని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా బాలాజీ తండా గ్రామం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తుల్జాపూర్‌కు తరలివెళ్లారు. గ్రామ పెద్దలు, చిన్నారులు, మహిళలతో కలిసి భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో సుఖ సంతోషాలు, పంటలు బాగా పండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ భక్తి యాత్రలో సర్పంచ్ రామావత్ సరిత - మహేష్ నాయక్, వార్డు సభ్యులు రామావత్ మంగ్త, శాపవత్ మంగ్త, గ్రామ పెద్దలు దాస్రు, వాల్యా నాయక్, లక్ష్మణ్ రామావత్, భిక్యా సపావట్,హన్మా, రాజా నాయక్, సీతారామ్, మధు, రమేష్, కస్నా మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఏటా దసరా పండుగ ముందు ఇలా అమ్మవారిని దర్శించుకోవడం వల్ల తమ గ్రామానికి ఎలాంటి ఆపద రాదని, అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. తుల్జా భవాని దర్శనం తర్వాతనే గ్రామంలో దసరా వేడుకలు ఘనంగా ప్రారంభమవుతాయని వారు పేర్కొన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో జోరుగా కాంగ్రెస్ చేరికలు.. దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ,19అక్టోబర్ : గుడిపల్లి మండల కేంద్రంలోని ఆలయంలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గుడిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన దాదాపు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బాలు నాయక్ గారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని, కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం పీఏ పల్లి మండలం అంగడిపేట గ్రామంలో నువ్వెనా దుర్గామాత అమ్మవారిని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మావిళ్ల లక్ష్మీనారాయణ యాదవ్, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, నెర్మటి సతీష్ రెడ్డి, వంగాల ప్రతాపరెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, మద్దిమడుగు రామస్వామి, తేరా సత్యం రెడ్డి, శేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన



కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

భవిష్యత్ ప్రజాపాలన అక్టోబర్19 పాలకుర్తి: పాలకుర్తి పట్టణ కేంద్రంలో వార్డు సభ్యులు కళ్యాణి సందీప్ నూతన గృహప్రవేశ వేడుకలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసి, తమ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట స్వచ్ఛత వెనుక పారిశుధ్య కార్మికుల రెక్కల కష్టమే ఉంది..

కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాల్సిందే

దసరా వేడుకల్లో మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19: సిద్ధిపేటకు దేశంలోనే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు వచ్చాయంటే అది తన గొప్పతనం కాదు.. చలిని, వానను లెక్కచేయకుండా చీపురు పట్టి శ్రమించిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుల రెక్కల కష్టమే. నాడు కాంగ్రెస్ హయాంలో రూ. 8,300 ఉన్న జీతాన్ని బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ గారు రూ. 16,600 కు పెంచారు.. మధ్యవర్తులు, కాంట్రాక్టర్లను తొలగించి కార్మికులకే నేరుగా గ్రూపుల ద్వారా జీతాలు అందేలా చేశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా కార్మికులకు ఒక్క రూపాయి జీతం పెంచలేదు.. కానీ నిత్యావసరాల ధరలు, బస్సు ఛార్జీలు, కరెంట్ బిల్లులు మాత్రం విపరీతంగా పెంచేశారు. సిద్ధిపేటలో భూగర్భ డ్రైనేజీ, స్వీపింగ్ మిషన్లు, చెత్తకుండీల తొలగింపు, ఇంటింటికీ ఆటోలు, పందుల నివారణ చేపట్టి పారిశుధ్య కార్మికులకు శ్రమభారం తగ్గించాం. కాళేశ్వరం, మల్లన్న సాగర్ ద్వారా నల్లా ఆపరేటర్ల కష్టాలు తీర్చాం.. పెరిగిన ధరల నేపథ్యంలో పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాలని, మిగతా విభాగాల వారికీ గ్రూప్ విధానం అమలు చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వంపై గట్టిగా పోరాడుతాం. సిద్ధిపేట మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పారిశుధ్య కార్మికులతో కలిసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి టిఫిన్ చేసి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం దసరా పండుగను పురస్కరించుకుని మున్సిపాలిటీతో సంబంధం లేకుండా తన సొంత ఖర్చులతో కార్మికులను ఘనంగా సత్కరించి, మహిళా కార్మికులకు చీరలు, పురుష కార్మికులకు ప్యాంట్, షర్టులను పండుగ కానుకగా అందజేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ....

గతంలో కాంగ్రెస్ పాలనలో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు పారిశుధ్య కార్మికులకు మూడు నెలలు, ఐదు నెలలు, ఆరు నెలలైనా జీతాలు రాకపోతుండే. జీతాల కోసం ఎర్రజెండాలు పట్టుకుని ఆర్డీవో ఆఫీస్ ముందు, కమిషనర్ ఆఫీస్ ముందు కార్మికులు నిత్యం ధర్నాలు చేసే దుస్థితి ఉండేది. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ. 8,300 మాత్రమే ఔట్‌సోర్సింగ్ జీతం ఉండేది. అది కూడా కాంట్రాక్టర్ల చేతుల్లో పడి కార్మికులకు సకాలంలో అందేది కాదు. ఇవాళ సిద్ధిపేటకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు, జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందంటే అది ఒక హరీశ్ రావు గొప్పతనం కాదు. ఉదయాన్నే లేచి, రాత్రంతా చలికి, వానకు ఇబ్బందులు పడినా పట్టించుకోకుండా చీపుర్లు పట్టి ఊడ్చే అక్కాచెల్లెళ్ల రెక్కల కష్టం వల్లే సిద్దిపేటకు అవార్డులు వచ్చాయి. ఊరందరికీ నిరంతరం సేవ చేస్తున్న కార్మికులకు ఒకరోజు స్వయంగా బట్టలు పెట్టి, కలిసి టిఫిన్ చేసి నా వంతుగా సేవ చేద్దామనే ఉద్దేశంతోనే ఇక్కడికి వచ్చాను. సిద్దిపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసిన తర్వాత పారిశుధ్య కార్మికుల పని భారం చాలా తగ్గింది. గతంలో మోరీల్లో దిగి చెత్తను ఎత్తి రోడ్డు పక్కన వేయాల్సి వచ్చేది, వారం రోజుల తర్వాత మళ్లీ దాన్ని ఎత్తే తీవ్రమైన శ్రమ ఉండేది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ఆ మోరీలు తీసే గోస, ఎత్తే తిప్పలు తప్పాయి. గతంలో ఎంత కష్టపడి రోడ్లు శుభ్రం చేసినా, పందులు వచ్చి అంతా ఆగమాగం చేసేవి, దుర్వాసన వచ్చేది. కార్మికులు చేసిన కష్టాన్ని పబ్లిక్ చూసేలోపే పందులు పాడుచేసేవి. వాళ్లందరినీ ఒప్పించి, ఉపాధి చూపించి, పందులను పూర్తిగా తొలగించడంతో సిద్దిపేట నిజమైన స్వచ్ఛ సిద్దిపేటగా మారింది, కార్మికులకూ శ్రమ తగ్గింది. ఊర్లో ప్రతి మూలన చెత్తకుండీలు ఉండి, వాటి చుట్టూ పందులు, కుక్కలు చేరి కార్మికులు చెత్త ఎత్తాలంటే ఎంతో నరకయాతన ఉండేది. ఆ చెత్తకుండీలన్నింటినీ తొలగించి, తడి చెత్త, పొడి చెత్త కోసం ఆటోలు ఏర్పాటు చేశాం. కార్మికులకు ప్లాస్టిక్ వంటి రీసైక్లింగ్ ద్వారా అదనంగా రూ. 300 నుంచి రూ. 500 వరకు ఆదాయం వచ్చే వెసులుబాటు కూడా కల్పించాం. కార్మికుల శ్రమను తగ్గించేందుకు మూడు పెద్ద స్వీపింగ్ మిషన్లు కొనుగోలు చేసి మెయిన్ రోడ్లను వాటి ద్వారా శుభ్రం చేయిస్తూ కార్మికులకు ఉపశమనం కల్పించాం. నల్లా ఆపరేటర్ల గోస కూడా గతంలో తీవ్రంగా ఉండేది. ఎల్ఎండి పైప్‌లైన్ వేసినా గాలులు వచ్చినప్పుడు కరెంట్ పోవడం వల్ల సమయానికి నీళ్లు వచ్చేవి కావు. దాంతో 11 గంటలకో, రాత్రి 12 గంటలకో, తెల్లవారుజామున 5 గంటలకో నల్లాలు తిప్పాల్సి వచ్చేది. టైం లేకపోవడంతో ప్రజలు తిట్టేవారు, నల్లా ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు పడేవారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సిద్దిపేట నెత్తిమీద కుండలా మల్లన్న సాగర్ నిర్మించుకున్నాం. మల్లన్న సాగర్ నుంచి గ్రావిటీ ద్వారా నీళ్లు రావడం వల్ల కరెంట్‌తో పనిలేకుండా గేటు ఎత్తగానే సిద్దిపేటకు పరుగులు పెడుతున్నాయి. ఇప్పుడు ఉదయం 7 గంటలకు, 9 గంటలకు ఖచ్చితమైన సమయానికి నల్లాలు వస్తున్నాయి. ప్రజలకూ ఇబ్బంది తగ్గింది. నల్లా ఆపరేటర్లకూ పగలూ రాత్రి తేడా లేకుండా తిరిగే తిప్పలు తప్పాయి. పారిశుధ్య కార్మికురాలు నర్సమ్మ అడిగినట్లు ధరలు విపరీతంగా పెరిగిన మాట వాస్తవం. ఇళ్ల కిరాయిలు పెరిగాయి, కాబట్టి జీతం పెంచాలని కార్మికులు అడగడంలో ఎలాంటి

తప్పు లేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత, నేను మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల జీతాన్ని రూ. 8,300 నుంచి రూ. 12,000 కు, ఆ తర్వాత రూ. 14,000 కు, కరోనా సమయంలో ఒక్కసారే రూ. 1,000 తో పాటు మొత్తం రూ. 16,600 వరకు పెంచుకుంటూ వచ్చాం. కాంట్రాక్టర్లు, దళారుల దోపిడీని పూర్తిగా రద్దు చేసి, ఏడేడుగురు కార్మికులను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి ప్రభుత్వమే నేరుగా మీ ఖాతాల్లో జీతాలు పడేలా విప్లవాత్మక మార్పు తీసుకొచ్చాం. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధర్నాలు చేయాల్సిన అవసరమే లేకుండా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా కార్మికులకు ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదు. కేసీఆర్ పెంచిన రూ. 16,600 మాత్రమే ఇప్పటికీ అందుతోంది. ప్రభుత్వం జీతాలు పెంచకపోగా మార్కెట్లో నిత్యావసరాల ధరలు మాత్రం చుక్కలనంటాయి. వంటనూనె ధర కిలో రూ. 210 అయింది, కందిపప్పు రూ. 140-150, పెసరపప్పు రూ. 130, ఉల్లిగడ్డలు కోస్తే కాదు.. కొంటేనే కళ్లల్లో నీళ్లు వచ్చేలా రూ. 50-60 కి పెరిగాయి. బియ్యం కిలో రూ. 80 కి చేరింది. కరోనా విపత్తు సమయంలో ప్రజలంతా భయపడి ఇళ్లలోనే ఉంటే, పారిశుధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి రోడ్లపైకి వచ్చి ఊరిని కాపాడారు. నాడు నేను కూడా మంత్రిగా ఉండి మీ వెంటే తిరిగి ధైర్యం చెప్పాను. కిట్లు ఇచ్చాను, బహుమతులు ఇచ్చాను, చెత్త బండ్ల వెంట తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాను. కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వస్తే తులం బంగారం ఇస్తామన్నారు, మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్నారు.. ఇప్పుడేమో ఎవరికీ ఏమీ ఇవ్వడం లేదు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ దవాఖానలో కాన్పు అయితే కేసీఆర్ కిట్ ఇచ్చి, రూ. 12,000 అందించి, సర్కారు వాహనంలో ఇంటి వద్ద దింపేవారం.. ఇప్పుడు ఆసుపత్రుల్లో కనీసం మందులు కూడా సరిగ్గా దొరకని పరిస్థితి ఏర్పడింది. సఫాయి కార్మికుల మాదిరిగానే నల్లా ఆపరేటర్లు, మొక్కలు నాటే కార్మికులను కూడా గ్రూపుల పరిధిలోకి తీసుకొచ్చి డైరెక్ట్ జీతాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని తప్పకుండా అసెంబ్లీలో ప్రస్తావించి మిగిలిన వారికి కూడా గ్రూపు విధానం వర్తింపజేసేలా పోరాడుతాను. మృతిచెందిన ఉద్యోగుల కుటుంబాల పీఎఫ్, ఈఎస్ఐ లేదా అకౌంట్ సమస్యలను వెంటనే మున్సిపల్ అధికారులు, చైర్మన్ కూర్చుని పరిష్కరించి వారికి న్యాయం చేయాలి. గత పదేళ్ల కిందటి సిద్దిపేటకు, ఇప్పటి సిద్దిపేటకు వచ్చిన మార్పును మీరే ప్రత్యక్ష సాక్షులుగా చూస్తున్నారు. నాడు చిన్న గల్లీలు, మోరీలు, నల్లా గుంతలు, పందులు ఉండేవి. నేడు సిద్దిపేటలో అద్దాల్లా మెరిసే సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అందమైన డివైడర్లు, చెట్లు, కోమటి చెరువుతో దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఈ అందమైన సిద్దిపేట నిర్మాణం వెనుక కార్మికుల రెక్కల కష్టమే అసలైన అలంకారం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అని చెప్పి పురుషులకు టికెట్ ఛార్జీలను రెట్టింపు చేసింది. హైదరాబాద్ జూబ్లీ బస్ స్టాండ్ నుంచి సిద్దిపేటకు గతంలో రూ. 130 నుంచి రూ. 150 ఉన్న బస్ టికెట్‌ను ఇప్పుడు ఏకంగా రూ. 230 కి పెంచి నిలువునా దోచుకుంటున్నారు. భార్యకు ఫ్రీ ఇచ్చి భర్త జేబులు గుల్ల చేస్తున్నారు. విపరీతంగా పెరిగిన ధరల వల్ల పారిశుధ్య కార్మికులు, పేదలు బతకడం కష్టంగా మారింది. కాబట్టి పారిశుధ్య కార్మికుల జీతాలను ప్రభుత్వం తక్షణమే పెంచాలని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల పక్షాన గట్టిగా నిలదీస్తాను. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి న్యాయం జరిగే వరకు పోరాడుతాను.

దసరా పండుగ కానుక

తీదేడులో మల్టీ పర్పస్ వర్కర్లకు నూతన వస్త్రాలు అందజేత

ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తీదేడు గ్రామ సర్పంచ్

దేవరకొండ,19అక్టోబర్ : విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని తీదేడు గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో మల్టీ పర్పస్ వర్కర్లు గ్రామ పంచాయతీకి వెన్నెముక లాంటి వారని పేర్కొన్నారు. ఎండ, వాన అనే తేడా లేకుండా గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. దసరా పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ సంతోషాన్ని, ఆత్మీయతను, ప్రేమాభిమానాలను పంచుకునే పండుగ అని ఆమె అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిత్యం కష్టపడే సిబ్బంది కూడా తమ కుటుంబాలతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో, వారి సేవలను గుర్తించి గౌరవించాలనే సంకల్పంతో నూతన వస్త్రాలను అందజేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు నిర్మించడం మాత్రమే కాదు. గ్రామం పరిశుభ్రంగా ఉండటం, ప్రజలకు మెరుగైన సేవలు అందడం, ఆ సేవల వెనుక నిరంతరం శ్రమించే ప్రతి కార్మికుడికి తగిన గౌరవం లభించడం కూడా నిజమైన అభివృద్ధిలో భాగమే. గ్రామ పంచాయతీ సిబ్బంది కష్టాన్ని గుర్తించడం, వారిని ఆత్మీయంగా ప్రోత్సహించడం మనందరి బాధ్యత. వారు గ్రామానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ చిన్న కానుకను అందించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటూ, అందరి సహకారంతో మన గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. పండుగలు కేవలం వ్యక్తిగత ఆనందానికే పరిమితం కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్లేలా ఉండాలని, కష్టపడి పనిచేసే కార్మికులను గౌరవించడం ద్వారా సమానత్వం, మానవత్వం, సామాజిక బాధ్యత వంటి విలువలు మరింత బలపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్,రెడ్డి పద్మ పరమేష్,మర్ల యాదగిరి యాదవ్, గ్రామస్తులు మర్రు రామారావు,సిమర్ల శ్రీను యాదవ్,వీరమల్ల వెంకటయ్య,గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు సందె ఎల్లయ్య,ఐతమోని భరత్, వంకేశ్వరం శ్రీకాంత్,రాశిక మల్లయ్య,కొన్రెడ్డి రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ అంబ భవానీ ఆశీర్వాదం పొందాలి

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ,19అక్టోబర్ : ప్రతి ఒక్కరూ అంబ భవానీ అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలోని అంబ భవానీ దేవాలయాన్ని సందర్శించిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ..దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్,మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, జీవన్

భకత్,చింతపల్లి సుభాష్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,కేతావత్ రవీందర్, మాజీ సర్పంచ్ ఆరేకంటి రాములు, పల్స వెంకటయ్య, సిగిలంపట్ల వెంకటయ్య,ఆరేకంటి విజయ్, కుంభం అంకాలు,కుంటిగోర్ల నాగరాజు,చిత్రం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చెడుపై మంచి విజయమే విజయదశమి సందేశం..

ప్రతి గడపలో ఆనందాల వెలుగులు!

- **సమానత్వం, సోదరభావం, అభివృద్ధితో బంగారు తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
- **తెలంగాణ ప్రజలకు బంజారా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామ్ రాథోడ్ విజయదశమి శుభాకాంక్షలు**

భవిష్యత్ ప్రజాపాలన - మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా : తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో విజయాలు వెల్లివిరియాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో తులతూగాలని బంజారా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామ్ రాథోడ్ ఆకాంక్షించారు. విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అన్యాయంపై న్యాయం, అహంకారంపై వినయం, ద్వేషంపై ప్రేమ, అధర్మంపై ధర్మం సాధించిన విజయాన్ని చాటిచెప్పే మహోన్నతమైన పర్వదినమని ఆయన పేర్కొన్నారు. మనిషిలోని చెడు ఆలోచనలను తొలగించుకొని, మంచి మార్గంలో నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలనే సందేశాన్ని దసరా అందిస్తుందని తెలిపారు. 'పండుగల ఆనందం మన ఇళ్లకే పరిమితం కాకూడదు.. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వుగా, ప్రతి యువకుడి జీవితంలో విజయంగా, ప్రతి కుటుంబంలో భరోసాగా మారాలి. మన మధ్య ఉన్న భేదాలను పక్కనపెట్టి మానవత్వానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే నిజమైన విజయదశమి స్ఫూర్తి సార్థకమవుతుంది" అని రఘురామ్ రాథోడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. పల్లెల నుంచి పట్టణాల వరకు అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని,

యువతకు విద్య, ఉపాధి అవకాశాలు పెరగాలని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, రైతుల కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు సముచిత గౌరవం, అవకాశాలు లభించినప్పుడే అభివృద్ధికి నిజమైన అర్థం ఉంటుందని తెలిపారు. బంజారా సమాజంతో పాటు అన్ని వర్గాల ప్రజలు విద్య, ఉపాధి, సామాజిక చైతన్యం, ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, యువత భవిష్యత్తు, మహిళల సాధికారత, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని అన్నారు. కులమతాలకు అతీతంగా పరస్పర గౌరవం, సోదరభావం, సహకారంతో జీవించడం మన సమాజ బలమని స్పష్టం చేశారు. విజయదశమి సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా పండుగ జరుపుకోవడంతో పాటు అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వాలని, పేదలతో పండుగ సంతోషాలను పంచుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని, సేవాభావంతో సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. "ప్రతి ఇంటా సంతోషం పూయాలి.. ప్రతి హృదయంలో మానవత్వం వెలగాలి.. ప్రతి యువత అడుగులో అభివృద్ధి కనిపించాలి.. ప్రతి పేద కుటుంబానికి భవిష్యత్తుపై నమ్మకం కలగాలి. ఐక్యతే మన బలం, సేవే మన ధర్మం, అభివృద్ధే మన లక్ష్యం కావాలి" అని రఘురామ్ రాథోడ్ ఆకాంక్షించారు. ఈ విజయదశమి తెలంగాణ ప్రజలందరికీ నూతన ఆశలు, నూతన అవకాశాలు, విజయాలు తీసుకురావాలని, రాష్ట్రం శాంతి, సౌభాగ్యం, సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

రఘురామ్ రాథోడ్
బంజారా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు

చిన్న వయసులోనే ఎముకల బలంపై శ్రద్ధ.. ఆస్టియోపోరోసిస్ ముప్పును తగ్గించుకోండిలా..

ఆస్టియోపోరోసిస్ (ఎముకల సాంద్రత తగ్గి బలహీనపడే వ్యాధి) కారణంగా ఎముకలు బలాన్ని కోల్పోయి, చిన్న దెబ్బలకే విరిగిపోయే ప్రమాదం పెరుగుతుంది. వయసు పెరిగే కొద్దీ ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

చిన్న వయసులో జాగ్రత్తలు అవసరం..

వృద్ధాప్యంలో ఎముకల ఆరోగ్యం ఎలా ఉంటుందనేది చిన్న వయసులో మనం తీసుకునే జాగ్రత్తలపైనా ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 20 నుంచి 30 ఏళ్ల మధ్య శరీరం గరిష్ఠ ఎముక ద్రవ్యరాశిని అభివృద్ధి చేసుకుంటుంది. ఈ వయసులో శారీరకంగా చురుకుగా ఉండి, క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారిలో ఎముకల బలం మెరుగ్గా ఉంటుంది. వయసు పెరిగేకొద్దీ

ఎముకల సాంద్రత క్రమంగా తగ్గినా, చిన్న వయసులో ఏర్పడిన ఈ అదనపు బలం కొంతవరకు రక్షణగా నిలుస్తుంది. ఉంటుంది.

వ్యాయామం తప్పనిసరి..

ఎముకల సాంద్రత తగ్గిన తర్వాత వ్యాయామం ప్రారంభించడం కంటే, శారీరక శ్రమను చిన్న వయసు నుంచే జీవనశైలిలో భాగం చేసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. యువతలో వ్యాయామ అలవాట్లు భవిష్యత్తులో శరీరంలో ఎంత ఎముక ద్రవ్యరాశి నిల్వ ఉంటుందనే అంశాన్ని ప్రభావితం చేస్తాయి. వృద్ధులు కూడా చురుకుగా ఉండడం ద్వారా ఎముకల క్షీణత వేగాన్ని తగ్గించుకోవడంతోపాటు కదలికల సామర్థ్యాన్ని కాపాడుకోవచ్చు. కాల్షియం అందించడంలో పాలు, పాల ఉత్పత్తులు ఉపయోగపడతాయి.

కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో అడుగులు..
నూతన టర్కిష్ గ్రిల్స్ ప్రారంభోత్సవంలో అందెల శ్రీరాములు

- **కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో అడుగులు.. నూతన టర్కిష్ గ్రిల్స్ ప్రారంభోత్సవంలో అందెల శ్రీరాములు**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం పరిధిలో: నాగర్‌కర్నూల్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన టర్కిష్ గ్రిల్స్‌ను భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు ఘనంగా ప్రారంభించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని, తమ కాళ్లపై తాము నిలబడటంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన వ్యాపార సంస్థల ఏర్పాటుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదం జరుగుతుందని పేర్కొన్నారు. నిర్మాతలు వాణి, విజయ్, అరుణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టర్కిష్ గ్రిల్స్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆ ప్రాంతంలో సందడి నెలకొంది. నూతన వ్యాపారంలోకి అడుగుపెట్టిన నిర్వాహకులను అందెల శ్రీరాములు అభినందించి, వారి వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నేటి సమాజంలో యువతకు స్వయం ఉపాధి ఎంతో అవసరమని, తమ ఆసక్తి, నైపుణ్యం, ఆలోచనలకు అనుగుణంగా వ్యాపార రంగంలో అవకాశాలను అన్వేషించాలని సూచించారు.

కష్టపడే తత్వమే విజయానికి తొలి మెట్టు

ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కష్టపడే తత్వం, పట్టుదల, క్రమశిక్షణ, నిబద్ధత ఎంతో ముఖ్యమని అన్నారు. ఏ రంగంలో ఉన్నా పనిని గౌరవిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగేవారికి ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. వ్యాపారం చిన్నదైనా పెద్దదైనా దానిని అంకితభావంతో నిర్వహించినప్పుడే విజయాన్ని సాధించగలమని తెలిపారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని, కొత్త అవకాశాలను గుర్తించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కోసం ప్రయత్నించడం సహజమే అయినప్పటికీ, అదే సమయంలో స్వయం ఉపాధి మార్గాలపై కూడా దృష్టి సారించాలని అన్నారు. చిన్న వ్యాపారంతో ప్రారంభించి అనుభవం, నైపుణ్యం, వినియోగదారుల ఆదరణతో క్రమంగా అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు. ఒక యువకుడు లేదా యువతి స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్థిరపడితే వారి కుటుంబానికి భరోసా కలుగుతుందని, వ్యాపారం విస్తరించినప్పుడు మరికొందరికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ విధంగా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి కూడా స్వయం ఉపాధి తోడ్పడుతుందని వివరించారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యాపారాలు

ప్రస్తుత కాలంలో ప్రజల జీవనశైలి వేగంగా మారుతోందని, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రయాణికులు తమ సమయాన్ని ఆదా చేసుకుంటూ ఆహార కేంద్రాలు, హోటళ్లలో భోజనం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేసే ఆహార కేంద్రాలు ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటాయని, అలాంటి వ్యాపారాలను నిర్వహించే వారు వినియోగదారుల అవసరాలను గుర్తించి సేవలు అందించాలని సూచించారు. వ్యాపారం ప్రారంభించడం ఎంత ముఖ్యమో, దానిని నిరంతరంగా విజయవంతంగా కొనసాగించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం, సమయానికి సేవలు అందించడం, ఆహార నాణ్యతను కాపాడటం, సరైన ధరలకు ఉత్పత్తులను అందించడం వంటి అంశాలు వ్యాపార అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వ్యాపార యజమానులు తమ సంస్థకు వచ్చే ప్రతి వినియోగదారుడిని గౌరవించాలని, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించినప్పుడే వ్యాపారానికి దీర్ఘకాలిక ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. పోటీ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని యువ పారిశ్రామికవేత్తలకు సూచించారు.

ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో రాజీ వద్దు

హోటళ్లు, రెస్టారెంట్లు, టర్కిష్ గ్రిల్స్ వంటి ఆహార విక్రయ కేంద్రాలను నిర్వహించే వారు పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అందెల శ్రీరాములు సూచించారు. ఆహారం కోసం వచ్చే వినియోగదారుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనివ్వడం ప్రతి వ్యాపార నిర్వాహకుడి బాధ్యత అని తెలిపారు. ఆహార పదార్థాలను శుభ్రమైన వాతావరణంలో తయారు చేయడంతో పాటు వాటిని భద్రపరిచే విధానం, వంటగది నిర్వహణ, పాత్రల శుభ్రత, తాగునీటి నాణ్యత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ప్రధాన రహదారుల మీదుగా ప్రయాణించే వారు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, ఇతర వినియోగదారులు ఆహార కేంద్రాలను ఆశ్రయిస్తుంటారని తెలిపారు. వారికి రుచికరమైన ఆహారంతో పాటు నాణ్యమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు.



పరిశుభ్రమైన పరిసరాలు, మంచి నిర్వహణ, వినియోగదారుల పట్ల మర్యాదతో కూడిన వ్యవహారం వ్యాపారానికి మంచి పేరు తీసుకొస్తాయని వివరించారు. ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, పరిశుభ్రతను రోజువారీ నిర్వహణలో భాగంగా చేసుకోవాలని సూచించారు. వ్యాపారంలో లాభాలను ఆర్జించడం ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. నాణ్యత, పరిశుభ్రత, నమ్మకాన్ని పాటించే సంస్థలు ప్రజల ఆదరణ పొందుతాయని అన్నారు.

మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి ప్రత్యేక దసరా శుభాకాంక్షలు

టర్కిష్ గ్రిల్స్ నిర్వాహకులు వాణి, విజయ్, అరుణ్ ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి ప్రత్యేక విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. తమకు అందించిన సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ సానుకూల ఆలోచనలతో ముందుకు సాగుతూ తమ లక్ష్యాలను సాధించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. కొత్త వ్యాపారాన్ని ప్రారంభించిన ఈ సందర్భంలో ప్రజల ఆదరణతో సంస్థ అభివృద్ధి చెందాలని, వినియోగదారులకు నాణ్యమైన ఆహార సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతామని తెలిపారు.

నూతన వ్యాపారానికి అందెల శ్రీరాములు అభినందనలు

టర్కిష్ గ్రిల్స్‌ను ప్రారంభించిన అనంతరం అందెల శ్రీరాములు నిర్వాహకులు వాణి, విజయ్, అరుణ్‌లను అభినందించారు. వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ ప్రజల నమ్మకాన్ని పొందాలని, నాణ్యతతో కూడిన సేవల ద్వారా మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. యువతలో వ్యాపార దృక్పథం పెరగడం, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం సమాజానికి సానుకూల పరిణామమని పేర్కొన్నారు. కొత్తగా వ్యాపార రంగంలోకి ప్రవేశించే వారు తొలుత ఎదురయ్యే సవాళ్లకు భయపడకుండా, అనుభవజ్ఞుల సలహాలు తీసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. కష్టపడి పనిచేయడం, ఖర్చులను సక్రమంగా నిర్వహించడం, వినియోగదారుల అభిరుచులను అర్థం చేసుకోవడం, వ్యాపారంలో నాణ్యతను కొనసాగించడం వంటి అంశాలను అలవర్చుకోవాలని తెలిపారు. యువత తమలోని ప్రతిభను గుర్తించి సరైన దిశలో వినియోగించుకుంటే అనేక రంగాల్లో విజయాలు సాధించవచ్చని అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు స్వయం ఉపాధి ఒక మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని, తమ వ్యాపారాల ద్వారా ఇతరులకు కూడా ఉపాధి కల్పించే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

స్థానిక అభివృద్ధికి వ్యాపార రంగం తోడ్పాటు

బాలాపూర్ మండలం పరిధిలో ప్రధాన రహదారుల వెంట వ్యాపార సంస్థలు ఏర్పాటవడం స్థానిక ప్రజలకు సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఉపాధి అవకాశాల పెరుగుదలకు దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని వ్యాపారాలు ప్రారంభించే యువతకు ప్రజల ఆదరణ లభించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. వ్యాపార రంగంలో ఎదగాలనే లక్ష్యంతో ముందుకు వచ్చే యువతకు ఆత్మవిశ్వాసం, కృషి, క్రమశిక్షణ ఎంతో అవసరమని, ఏ పని చేసినా నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడుతూ కుటుంబానికి అండగా నిలవడంతో పాటు సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవచ్చని పేర్కొన్నారు. మొత్తంగా, యువత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి అవకాశాలను కూడా పరిశీలించాలని, కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో అడుగుపెట్టి తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వాణి, విజయ్, అరుణ్‌లు ప్రారంభించిన టర్కిష్ గ్రిల్స్ వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని, వినియోగదారుల ఆదరణతో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఉరి తాళ్లతో NHM ఉద్యోగుల నిరసన

- **ప్రభుత్వం ఆదుకోకపోతే ఉరి తాళ్లే దిక్కవుతాయి: చీఎవీ ఉద్యోగులు**
- **ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి ఇప్పటికైనా స్పందించాలి**

నాగర్‌కర్నూల్:భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) పరిధిలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నాగర్‌కర్నూల్ జిల్లాలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా చీఎవీ జీూజ ఆధ్వర్యంలో ఉద్యోగులు మెడలో ఉరి తాళ్లు వేసుకుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమను ఆదుకోకపోతే తమకు ఉరి తాళ్లే దిక్కవుతాయని ఆవేదనతో పేర్కొన్నారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగులకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (EHS) కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వార్షిక ఇంక్రిమెంట్లు, లాయల్టీ బోనస్, 180 రోజుల ప్రసూతి సెలవులు వంటి

సదుపాయాలను అమలు చేయాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న చీఎవీ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని జీూజ నాయకులు విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఎవీ జీూజ జిల్లా అధ్యక్షుడు డా. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, కోశాధికారి ప్రవీణ్, జీూజ సభ్యులు డా. జగన్, డా. రామకృష్ణ రెడ్డి, సురేష్, భీముడు తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- **హంస ఆకారంలో 18 అడుగుల భారీ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణ**

యూసుఫ్‌గూడ: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్కులో ఆదివారం రాత్రి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హంస ఆకారంలో 18 అడుగుల భారీ బతుకమ్మను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పూలతో అందంగా అలంకరించిన భారీ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి. భారీ బతుకమ్మను తిలకించేందుకు వచ్చిన ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

కృష్ణకాంత్ పార్కు ప్రాంగణంలో బతుకమ్మల నిమజ్జనం కోసం యూసుఫ్‌గూడ సర్కిల్-38 ఉప కమిషనర్ సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పార్కు ఆవరణలో తాత్కాలికంగా నీటి కొలనును ఏర్పాటు చేసి, బతుకమ్మల నిమజ్జనానికి అవసరమైన సదుపాయాలు కల్పించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్, సోదరుడు వెంకట్ యాదవ్, కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకుడు దేవిరెడ్డి నాగార్జున రెడ్డి, కొల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్

- **ప్రత్యేక పూజలు.. ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థన**

మియాపూర్: ఆల్విన్ కాలనీ క్రాస్ రోడ్డులోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు సమర్పించి, ప్రజలందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ఆ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

కల్లుగీత కార్మిక సంఘం 69వ వార్షికోత్సవ వేడుకలు...

- **జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షులు కమ్మగాని పరుశరాములు గౌడ్..**

భవిష్యత్ ప్రజాపాలన పాలకుర్తి అక్టోబర్19, జనగామ జిల్లా: పాలకుర్తి మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం 69వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు కమ్మగాని పరుశరాములు గౌడ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం కోసం సంఘం చేస్తున్న కృషిని గుర్తుచేశారు. కల్లుగీత వృత్తిపై ఆధారపడి

జీవనం సాగిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు, వారి కుటుంబాల సంక్షేమానికి అవసరమైన పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం నాయకులు, సభ్యులు ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 69 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం కొనసాగుతున్న సంఘం ప్రస్థానం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

విదేశాలకు వెళ్లే ముందు ఈ టీకా గురించి తెలుసుకోండి.. యువతకు కీలక సూచన..

అంతర్జాతీయ ప్రయాణాలకు సిద్ధమయ్యే సమయంలో వీసా, వసతి, ప్రయాణ బీమా, ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై చాలామంది ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. అయితే ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అంశాలను మాత్రం కొన్నిసార్లు పట్టించుకోరు.

లక్షణాలు ఎలా ఉంటాయి..

ఈ వ్యాధి చాలా వేగంగా తీవ్రరూపం దాల్చే

అవకాశం ఉంటుంది. అందువల్ల లక్షణాలను తొలిదశలోనే గుర్తించడం, సకాలంలో వైద్య చికిత్స పొందడం అత్యంత కీలకం. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, వాంతులు, మెడ బిగుసుకుపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా ఈ లక్షణాలు అకస్మాత్తుగా కనిపించినా, తక్కువ సమయంలోనే తీవ్రత పెరిగినా వెంటనే అప్రమత్తం కావాలి.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో అడుగులు వేయాలి

- స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి
- నూతన టర్కిష్ గ్రిల్స్ ప్రారంభోత్సవంలో బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు

భవిష్యత్ ప్రజాపాలన - మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం పరిధిలోని: నాదర్గుల్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన టర్కిష్ గ్రిల్స్‌ను భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు ఘనంగా ప్రారంభించారు. నూతన వ్యాపార సంస్థ ప్రారంభోత్సవంతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా, తమలోని నైపుణ్యాన్ని గుర్తించి స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఆర్థికంగా ఎదుగుతూ మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నిర్వాహకులు వాణి, విజయ్, అరుణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టర్కిష్ గ్రిల్స్ ప్రారంభోత్సవంలో అందెల శ్రీరాములు పాల్గొని సంస్థను ప్రారంభించారు. నూతనంగా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన నిర్వాహకులను అభినందించి, వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, ప్రజల ఆదరణ పొందుతూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో యువత తమ భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కోసం ప్రయత్నించడం సహజమే అయినప్పటికీ, వాటి కోసం ఎదురుచూస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. తమ ఆసక్తి, అర్హత, నైపుణ్యం, ఆర్థిక స్థోమతకు అనుగుణంగా చిన్న వ్యాపారాలను ప్రారంభించి క్రమంగా అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు. వ్యాపారం చిన్నదైనా, పెద్దదైనా దానిని అంకితభావంతో నిర్వహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. కష్టపడే తత్వం, పట్టుదల, క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధత విజయానికి ప్రధాన పునాదులని వివరించారు. కొత్త ఆలోచనలకు ప్రాధాన్యతనిస్తూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని యువతకు సూచించారు. ఒక యువకుడు లేదా యువతి స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్థిరపడితే వారి కుటుంబానికి భరోసా కలుగుతుందని, వ్యాపారం విస్తరించినప్పుడు మరికొందరికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ విధంగా వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబ సంక్షేమం, స్థానిక ఆర్థికాభివృద్ధికి కూడా స్వయం ఉపాధి దోహదపడుతుందని పేర్కొన్నారు.

కష్టపడే తత్వమే విజయానికి తొలి మెట్టు

జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కష్టపడి పనిచేయడంతో పాటు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని అందెల శ్రీరాములు అన్నారు. ఏ రంగంలో ఉన్నా పనిని గౌరవిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల నమ్మకాన్ని సంపాదించేవారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. వ్యాపార రంగంలోకి ప్రవేశించే యువత తొలుత ఎదురయ్యే సవాళ్లకు భయపడకూడదని, అనుభవజ్ఞుల సలహాలు తీసుకుంటూ ఆర్థిక వ్యవహారాలను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. పెట్టుబడులు, నిర్వహణ ఖర్చులు, వినియోగదారుల అవసరాలు, మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. వ్యాపారం ప్రారంభించడం ఎంత ముఖ్యమో, దానిని నిరంతరం విజయవంతంగా కొనసాగించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం, సమయానికి సేవలు అందించడం, నాణ్యతను కాపాడటం, సరసమైన ధరలకు ఉత్పత్తులను అందించడం వ్యాపారాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.

నాణ్యత, పరిశుభ్రతతోనే ప్రజల ఆదరణ

ప్రస్తుత కాలంలో ప్రజల జీవనశైలి మారుతున్న నేపథ్యంలో ఆహార కేంద్రాలు, హోటళ్లు, రెస్టారెంట్లకు ఆదరణ పెరుగుతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేసే ఆహార కేంద్రాలు ప్రయాణికులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. టర్కిష్ గ్రిల్స్ వంటి ఆహార విక్రయ కేంద్రాలను నిర్వహించే వారు ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆహార పదార్థాలను శుభ్రమైన వాతావరణంలో తయారు చేయడంతో పాటు వంటగది నిర్వహణ, పాత్రల శుభ్రత, తాగునీటి నాణ్యత, ఆహార పదార్థాల భద్రపరిచే విధానం వంటి అంశాల్లో నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. వినియోగదారుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి వ్యాపార నిర్వాహకుడి బాధ్యత అని పేర్కొన్నారు. రుచికరమైన ఆహారంతో పాటు నాణ్యమైన సేవలు అందిస్తే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని, ఆ నమ్మకమే వ్యాపారానికి దీర్ఘకాలిక విజయాన్ని అందిస్తుందని వివరించారు. వ్యాపారంలో లాభాలు ఆర్జించడం ఎంత ముఖ్యమో, వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడటం కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు, మర్యాదపూర్వక సేవలు, నాణ్యమైన ఆహారం ద్వారా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు.

యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అవసరం

యువతలో వ్యాపార దృక్పథం పెరగడం సమాజానికి సానుకూల పరిణామమని అందెల శ్రీరాములు పేర్కొన్నారు. తమలోని ప్రతిభను గుర్తించి సరైన దిశలో వినియోగించుకుంటే అనేక రంగాల్లో విజయాలు సాధించవచ్చని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదుగుతూ ఇతరులకు కూడా ఉపాధి కల్పించే లక్ష్యంతో యువత ముందుకు సాగాలని



పిలుపునిచ్చారు. బాలాపూర్ మండలం పరిధిలోని నాదర్గుల్‌కు వెళ్లే ప్రధాన రహదారి వెంట నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటవడం స్థానిక ప్రజలకు సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఉపాధి అవకాశాల పెరుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. స్థానిక అవసరాలను గుర్తించి వ్యాపారాలు ప్రారంభించే యువతకు ప్రజల ఆదరణ పొందే అవకాశాలు ఉంటాయని తెలిపారు. కొత్త వ్యాపారాలను ప్రారంభించే వారు తమ లక్ష్యాల సాధనలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, వినియోగదారుల అభిప్రాయాలను గౌరవిస్తూ వ్యాపార నిర్వహణలో నూతన పద్ధతులను అనుసరించాలని సూచించారు. యువత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి మార్గాలను కూడా ఎంచుకోవడం ద్వారా తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవచ్చని అన్నారు.

ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి ప్రత్యేక విజయదశమి శుభాకాంక్షలు

టర్కిష్ గ్రిల్స్ నిర్వాహకులు వాణి, విజయ్, అరుణ్ ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి ప్రత్యేక విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. పండుగ పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరిలో కొత్త ఉత్సాహాన్ని, సానుకూల ఆలోచనలను నింపాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ఈ శుభసందర్భంలో ప్రజల ఆదరణతో సంస్థ అభివృద్ధి చెందాలని, వినియోగదారులకు నాణ్యమైన ఆహార సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతామని తెలిపారు.

నూతన టర్కిష్ గ్రిల్స్ విజయవంతం కావాలని ఆకాంక్ష

ప్రారంభోత్సవం అనంతరం అందెల శ్రీరాములు నిర్వాహకులు వాణి, విజయ్, అరుణ్‌లను అభినందించారు. వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ ప్రజల నమ్మకాన్ని సంపాదించాలని, నాణ్యతతో కూడిన సేవల ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఓ యువతా!

నేటి అలవాటు రేపటి గమ్యం

నేడు నువ్వు చేసే చిన్న పనులే
రేపునీ గమ్యాన్ని చూపుతాయి
మన అలవాట్లే మన నడవడికలై
భావితరాన భవిష్యత్తును
మలుస్తాయి
నీవు చేసే మంచి పనులే
నిన్ను చరిత్రలో నిలుపుతాయి

ఫోన్ తెరపై కాలం వృథా చేయక
పుస్తకం పట్టే అలవాటు చేద్దాం

నిద్రను గెలిచి ఉదయాన్నే లేస్తూ
క్రమశిక్షణతో చదువు సాగిద్దాం

ఓ యువతా? బ్రహ్మ
ముహూర్తాన మేలుకో
ధ్యానం యోగ వ్యాయామం
నడక నవ్వును జీవితంలో
భాగం చేసుకో
ఆరోగ్యాన్ని ఆనందాన్ని
సొంతం చేసుకో

ఆరోగ్యమే మహా భాగ్యం
వికసిత భారత
లక్ష్య సాధనకై అభివృద్ధిలో
చోదక శక్తిగా ఎదిగిపో
ప్రగతి శీలభారత్ కు సారథిగా
అభివృద్ధికి దిక్సూచిగా నిలిచిపో

నేడు నాటే ప్రతి ఒక చిన్న మొక్క
రేపటి నాడు మహావృక్షం అవుతుంది
నేడు నువ్వు ఆదా చేసే ప్రతి నిమిషం
రేపటివిజయానికి పునాది వేస్తుంది!

మహాత్మా గాంధీ మాటల్లో వింటే
ఆలోచనలే అలవాట్లు అవుతాయి
ఆ అలవాట్లే మన జీవిత పరమార్థాన్ని నడిపించే
నైజంగా మారుతాయి

చెడు అలవాట్లను తుడిచేస్తూ
మంచి తోడును వెతుకుదాం
నేటి అలవాట్లను చక్కదిద్ది
రేపటి విజయాన్ని అందుకుందాం

నేదునూరి కనకయ్య అధ్యక్షులు
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
రచయిత కాలమిస్ట్ కరీంనగర్
9440245771

డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ హైదరాబాద్ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా

మహమ్మద్ అబ్దుల్ అజాజ్ అన్సారీ నియామకం

- ప్రజాసేవే పరమావధిగా స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సంక్షేమం కోసం కృషి చేయాలి
- తెలంగాణ రాష్ట్ర యూనిట్ బృందం హర్షం.. నూతన బాధ్యతలపై అభినందనలు, శుభాకాంక్షలు

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన : డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ సంస్థ హైదరాబాద్ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా మహమ్మద్ అబ్దుల్ అజాజ్ అన్సారీ నియమితులైన సందర్భంగా సంస్థ తెలంగాణ రాష్ట్ర యూనిట్ బృందం హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసింది. ప్రజాసేవ, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం వంటి ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగుతున్న సంస్థలో ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల రాష్ట్ర యూనిట్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతంగా ముందుకు సాగుతూ సంస్థ అభివృద్ధికి, ప్రజలకు సేవలందించేందుకు విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ అహ్మద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి రుక్సానా బేగం మహమ్మద్ అబ్దుల్ అజాజ్ అన్సారీకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా ఆయన నియామకం సంస్థ కార్యక్రమాలను జిల్లా స్థాయిలో మరింత విస్తరించేందుకు, ప్రజలకు సంస్థ సేవలను చేరువ చేసేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయంపై అవగాహన, మానవతా విలువల పెంపొందింపు, సమాజంలోని వివిధ వర్గాల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ సంస్థ తన లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవం, సమాన అవకాశాలు లభించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడం, సామాజిక సమస్యలపై చైతన్యం కల్పించడం వంటి కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ప్రజాసేవలో బాధ్యతాయుతమైన పదవులు ఎంతో ప్రాధాన్యత

కలిగి ఉంటాయని, అటువంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అంకితభావం, క్రమశిక్షణ, సేవా దృక్పథం, సమన్వయం ఎంతో అవసరమని రాష్ట్ర యూనిట్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. నూతన నోడల్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ అజాజ్ అన్సారీ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, సంస్థ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. హైదరాబాద్ నగరం వివిధ ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, సామాజిక నేపథ్యాలకు చెందిన ప్రజలతో విభిన్నతకు ప్రతీకగా నిలుస్తోంది. ఇలాంటి నగరంలో సామాజిక ఐక్యత, పరస్పర గౌరవం, మానవతా దృక్పథం, న్యాయంపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం ద్వారా సంస్థ కార్యకలాపాలకు మరింత గుర్తింపు లభిస్తుందని అభిప్రాయపడ్డారు. డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ సంస్థ లక్ష్యాలు ప్రజలకు చేరువ కావాలంటే క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన సమన్వయం, ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యతతో కూడిన సేవా కార్యక్రమాలు కీలకమని తెలిపారు. ప్రజల్లో చైతన్యం కల్పించడం, హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన పెంపొందించడం, అవసరమైన వారికి తగిన మార్గదర్శకత్వం అందించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంస్థలో పదవి అనేది కేవలం హోదా మాత్రమే కాదని, ప్రజలకు సేవలందించే బాధ్యతతో కూడిన అవకాశం అని రాష్ట్ర యూనిట్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ, వారికి అందుబాటులో ఉంటూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించడం ద్వారా నూతన నోడల్ ఆఫీసర్ తన బాధ్యతలకు న్యాయం చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, ప్రజా సంక్షేమం వంటి విలువలు సమాజ అభివృద్ధికి పునాదులుగా నిలుస్తాయని, వాటిపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాలు సహా వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన అవగాహన, మార్గదర్శకత్వం అందించడంలో సామాజిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. మహమ్మద్ అబ్దుల్ అజాజ్ అన్సారీ హైదరాబాద్ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి, డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ సంస్థ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర యూనిట్ బృందం ఆకాంక్షించింది. సంస్థకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రజల విశ్వాసాన్ని పొందుతూ, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ అహ్మద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి రుక్సానా బేగం నూతన హైదరాబాద్ జిల్లా నోడల్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ అజాజ్ అన్సారీకి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, సంస్థ ఆశయాల సాధనలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర యూనిట్ మరింత బలోపేతం కావాలని, సంస్థ ఆశయాలు ప్రజలకు చేరువ కావాలని, హైదరాబాద్ జిల్లాలో ప్రజా సంక్షేమం, సామాజిక చైతన్యం, న్యాయంపై అవగాహనకు సంబంధించిన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని రాష్ట్ర యూనిట్ బృందం ఆకాంక్షించింది.

పిసినారి పుల్లయ్య

ఒక గ్రామంలో పుల్లయ్య అనే పిసినారి ఉండేవాడు. అతను తాతల కాలంనాటి పాత గుడిసెలో నివాసం ఉండేవాడు. అది ఎండకు ఏండి, వానకు తడిసి పూర్తిగా పాడైపోయినది. ఐనా పుల్లయ్య ఆ గుడిసెను బాగుచేయించ లేదు, ఎందుకంటే డబ్బు ఖర్చు అవుతుంది అని భయం. కొద్ది రోజులకు వానా కాలం వచ్చింది. బాగా వానలు పడుతున్నాయి. వానలకు గుడిసె మొత్తం కురుస్తుంది. పుల్లయ్య ఒక మూలన తడుచుకుంటూ గజగజ వణుకుతూ నిలబడ్డాడు. పొరిగింటి వాడైన మల్లయ్య ఏదో పని మీద బయటకు వెళుతుండగా వర్షానికి తడిచి గజగజ వణుకుతున్న పుల్లయ్య కనిపించాడు. పుల్లయ్యతో "ఎందుకు ఇంత బాధ పడుతున్నావు,గుడిసెను బాగుచేయించుకోవచ్చు కదా" అన్నాడు మల్లయ్య. "మల్లయ్య! నేను అలాగే చేయించుకోవాలి అనుకుంటున్నాను, కానీ ఈ వానల్లో పని ఎలా జరుగుతుంది, ఎండాకాలంలో గుడిసెను బాగుచేయిస్తాను" అన్నాడు పుల్లయ్య. మల్లయ్య అక్కడి నుండి వెళ్లిపోయాడు. వానాకాలం పోయింది. ఊరిలోని వారందరూ ఎవరి పనులు వారు చేసుకుంటున్నారు.ఒకరోజు మల్లయ్య పొలానికి పుల్లయ్య గుడిసె ముందునుండి వెళుతుండగా వానా కాలంలో జరిగిన విషయం గుర్తుకువచ్చి "పుల్లయ్య! గుడిసెను ఎప్పుడు బాగుచేపిస్తున్నావు, ఎండా కాలం వచ్చింది కదా!" అన్నాడు.

చిత్రియాలలో ఘనంగా దుర్గామాత దర్శనం..

మహా అన్నప్రసాద వితరణ

పాల్గొన్న PACS చైర్మన్ జాలే నరసింహారెడ్డి

దేవరకొండ,19అక్టోబర్ : చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామంలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత అమ్మవారిని సోమవారం చందంపేట మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీమతి జాలే ప్రేమలత రెడ్డి, కుటుంబ

సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జాలే బ్రదర్స్ (నరసింహారెడ్డి, తిలక్ రెడ్డి) ఆర్థిక సహాయంతో నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో మన ప్రియతమ నాయకులు, గ్రాజూ చైర్మన్ గౌరవ శ్రీ జాలే నరసింహారెడ్డి గారు స్వయంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఆ దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామ ప్రజలందరికీ విజయదశమి (దసరా) శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జాలే నరసింహారెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, చాట్ల వెంకటయ్య, వార్డు సభ్యులు మహేష్, ఆంజనేయులు, నిరంజన్, దుల్లా వెంకట్, మంజునాథ్ తదితరులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తీదేడు రామాలయం వద్ద భక్తిశ్రద్ధలతో మహా అన్నప్రసాద వితరణ

ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తీదేడు గ్రామ సర్పంచ్

దేవరకొండ,19అక్టోబర్: చింతపల్లి మండలం తీదేడు రామాలయం వద్ద కొలువుదీరిన దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో మహా అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. దుర్గా మాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అత్యంత పవిత్రమైన సేవ అని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో భక్తిభావాన్ని, ఐక్యతను, సోదరభావాన్ని

పెంపొందిస్తాయని తెలిపారు. అమ్మవారి కృపతో తీదేడు గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని దుర్గా మాతను ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరిస్తున్న భక్తులకు, గ్రామ ప్రజలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ప్రజల జీవితాల్లో విజయాల వెలుగులు నింపాలి

- **భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ దసరా శుభాకాంక్షలు**
- **చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి**
- **ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి.. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి**
- **కులమతాలకు అతీతంగా ఐక్యత, మానవత్వం, సోదరభావంతో ముందుకు సాగాలి**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పరిధిలోని: తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి, దసరా పర్వదినం సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ప్రజల జీవితాల్లో సరికొత్త ఆశలు, అవకాశాలు, విజయాలు తీసుకురావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా దూదు చౌహాన్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విజయదశమి పండుగకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దసరా ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మనిషి జీవితంలో సత్యం, ధర్మం, న్యాయం, నిజాయితీ, మానవత్వం వంటి విలువలు అత్యంత ముఖ్యమైనవని, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే వ్యక్తిగత జీవితంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమలోని చెడు ఆలోచనలను విడిచిపెట్టి, మంచి మార్గంలో నడుస్తూ కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా జీవించాలని పిలుపునిచ్చారు. 'విజయదశమి అంటే చెడుపై మంచి సాధించిన విజయం మాత్రమే కాదు.. మనిషిలోని మంచితనాన్ని మేల్కొలిపే మహోన్నత సందేశం. ప్రతి ఇంటిలో ఆనందం, ప్రతి హృదయంలో మానవత్వం, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, సమాజంలో శాంతి, ఐక్యత వెల్లివిరిసినప్పుడే పండుగకు నిజమైన సార్థకత లభిస్తుంది" అని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ ఆకాంక్షించారు. పండుగలు భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని, కుటుంబ బంధాలను బలోపేతం చేయడంతో పాటు ప్రజల మధ్య ప్రేమానురాగాలను పెంపొందించే గొప్ప సందర్భాలని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవడంతో పాటు సమాజంలోని పేదలు, నిరుపేదలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వృద్ధులు, అవసరంలో ఉన్నవారిని గుర్తించి వారికి అండగా నిలవాలని సూచించారు. మనం పొందే ఆనందాన్ని ఇతరులతో పంచుకున్నప్పుడే ఆ ఆనందానికి మరింత విలువ చేకూరుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం భిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలు, ఆచారాలు కలిసిమెలిసి జీవించే గొప్ప నేల అని దూదు చౌహాన్ అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలు పరస్పర గౌరవంతో, సోదరభావంతో జీవించడం తెలంగాణ సమాజానికి ప్రత్యేక గుర్తింపునిస్తుందని పేర్కొన్నారు. పండుగల సందర్భంగా ప్రజల మధ్య ఉన్న విభేదాలు తొలగిపోయి, స్నేహభావం పెరగాలని, ప్రతి ఒక్కరూ ఇతరుల అభిప్రాయాలను గౌరవిస్తూ సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దసరా పర్వదినం ప్రతి ఒక్కరికీ కొత్త సంకల్పాలకు నాంది కావాలని ఆయన తెలిపారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలు, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే తత్వం, సేవా దృక్పథం మనిషిని విజయపథంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. వ్యక్తిగత లక్ష్యాలను సాధించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో పెంపొందాలని అన్నారు. రైతుల కుటుంబాల్లో సిరిసంపదలు వెల్లివిరియాలని, పాడిపంటలతో పల్లెలు కళకళలాడాలని, కార్మికులకు వారి శ్రమకు తగిన గుర్తింపు లభించాలని, ఉద్యోగులు తమ విధుల్లో విజయాలు సాధించాలని, వ్యాపారులు అభివృద్ధి చెందాలని దూదు చౌహాన్ ఆకాంక్షించారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపారం, రాజకీయాలు, సామాజిక సేవతో పాటు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. యువత తమ ప్రతిభను నిరూపించుకుంటూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, విద్యార్థులు విద్యలో రాణించి తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రజల జీవితాల్లో నిజమైన అభివృద్ధి రావాలంటే విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక భద్రత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

పేద కుటుంబాల పిల్లలకు విద్యావకాశాలు మెరుగుపడాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, మహిళలు ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితులు ఏర్పడాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి ఫలాలను పొందినప్పుడే రాష్ట్ర పురోగతికి నిజమైన అర్థం ఉంటుందని తెలిపారు. సామాజిక సేవ అనేది ఒక కార్యక్రమానికి మాత్రమే పరిమితం కాకుండా నిరంతర బాధ్యతగా ఉండాలని దూదు చౌహాన్ అభిప్రాయపడ్డారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, పేద కుటుంబాలకు తోడుగా నిలవడం, విద్యార్థులను ప్రోత్సహించడం, వృద్ధులను గౌరవించడం, అవసరమైన వారికి సరైన మార్గదర్శకత్వం అందించడం వంటి పనులు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భగవాన్ ఫౌండేషన్ లక్ష్యాలకు అనుగుణంగా సమాజంలో సేవా భావన, మానవత్వం, పరస్పర సహకారం, సామాజిక బాధ్యత వంటి విలువలు బలోపేతం కావాలని దూదు చౌహాన్ ఆకాంక్షించారు. ప్రజల మధ్య ఐక్యత పెంపొందించడం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఆలోచనలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. మన చుట్టూ ఉన్నవారి సమస్యలను అర్థం చేసుకుని, వారికి చేతనైన సహాయం అందించినప్పుడే మానవత్వం నిజమైన రూపంలో కనిపిస్తుందని అన్నారు. పండుగల సమయంలో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, ప్రజల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. పండుగలను ఆనందంగా జరుపుకుంటూనే ఇతరులకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పిల్లలు, వృద్ధులు, మహిళల భద్రత పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. సంప్రదాయాలను గౌరవిస్తూ, సమాజానికి మేలు చేసే విధంగా పండుగలను నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. "మన ఇంటి సంతోషం మన కుటుంబానికే పరిమితం కాకూడదు.. మన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఆనందం నింపాలి. పేదవారి ముఖంలో చిరునవ్వు తీసుకురావడం, బాధలో ఉన్నవారికి ధైర్యం చెప్పడం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం గొప్ప సేవ. ప్రేమ, శాంతి, ఐక్యత, మానవత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే విజయదశమి మనకు అందించే అసలైన సందేశం" అని దూదు చౌహాన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి పట్టణం అభివృద్ధి చెందాలని, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుబాటులోకి రావాలని, యువతకు ఉజ్వల భవిష్యత్తు లభించాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. శాంతియుత వాతావరణం, సామాజిక ఐక్యత, ప్రజల భాగస్వామ్యం రాష్ట్ర అభ్యున్నతికి కీలకమని తెలిపారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలను చిగురింపజేయాలని, నిరాశను దూరం చేసి ఆత్మవిశ్వాసాన్ని పెంచాలని, ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలను అందించాలని దూదు చౌహాన్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ప్రజలందరూ మంచి ఆలోచనలతో, ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగుతూ తమ కుటుంబాల అభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చివరిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి విజయదశమి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పర్వదినం ప్రతి ఇంటా విజయాల వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు, యువత, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ ఆకాంక్షించారు. ధర్మం, న్యాయం, మానవత్వం, ఐక్యత అనే విలువలతో తెలంగాణ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతూ శాంతియుతమైన, సంతోషకరమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

భక్తిశ్రద్ధలతో తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

- **దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన ఎమ్మెల్యే**
- **దసరా పండుగ సందర్భంగా ఉమ్మడి చందంపేట మండలంలో సుడిగాలి పర్యటన.. ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పండుగ శుభాకాంక్షలు**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి: దసరా పండుగను పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు భక్తిశ్రద్ధలతో వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని తుల్జా భవాని అమ్మవారిని ప్రార్థించారు. మొదట నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలోని శ్రీ తుల్జా భవాని అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం చందంపేట మండలం దేవరచర్ల గ్రామంలో, యాపలపాయ తండాలోని తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మానావత్ తండాలోని ఆలయంలో

ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం చందంపేట మండలం రేకులగడ్డ గ్రామంలో సర్పంచ్‌తో పాటు ఆప్తులను కలుసుకున్నారు. దసరా పండుగ సందర్భంగా ఉమ్మడి చందంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో మమేకమవుతూ అందరినీ ఆత్మీయంగా పలకరించారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సుఖసంతోషాలే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా చాటిచెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముక్కమల్ల వెంకటయ్య, ఏడుపుల గోవింద్ యాదవ్, వాంకునావత్ బిక్కు నాయక్, లోకసాని కృష్ణయ్య, దొండేటి మల్లారెడ్డి, కోతి యుగేందర్, దొంతినేని వెంకటేశ్వరరావు, కిన్నెర హరికృష్ణ, వాంకునావత్ పాపానాయక్, అంగిరేకుల నాగభూషణం, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, కాకునూరి రంగయ్య గౌడ్, బైరెడ్డి కొండల్ రెడ్డి, ఇప్ప భస్వారెడ్డి, గిరి యాదయ్య,కొప్పుల సురేందర్ రెడ్డి, గడ్డం వెంకటయ్య, ఆలయాల పూజారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

- **కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన దాదాపు 20 కుటుంబాలు**

ఉమ్మడి పీఏ పల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్డు : గుడిపల్లి మండల కేంద్రంలోని ఆలయంలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గుడిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన దాదాపు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బాలు నాయక్ గారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని, కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో

నమ్మకం పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం పీఏ పల్లి మండలం అంగడిపేట గ్రామంలో నువ్వైనా దుర్గామాత అమ్మవారిని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మావిళ్ల లక్ష్మీనారాయణ యాదవ్, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, నెర్మటి సతీష్ రెడ్డి, వంగాల ప్రతాపరెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, మద్దిమడుగు రామస్వామి, తేరా సత్యం రెడ్డి, శేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో బతుకమ్మ ఉత్సవాలు: నిత్యం ప్రథమ బహుమతే లక్ష్యంగా...

గత 14 ఏళ్లుగా అగ్రస్థానంలో పసునూరి రమాదేవి

దేవరకొండ,19అక్టోబర్: దసరా పండగ వచ్చిందంటే నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో బతుకమ్మ ఉత్సవం ముగుస్తుంది .ఈ బతుకమ్మ ఉత్సవాలలో మహిళలు చాలామంది బతుకమ్మను రకరకాల పూలతో అందంగా పేర్చి పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అందంగా ముస్తాబై మూకుమ్మడిగా బతుకమ్మ వేడుకను నిర్వహిస్తుంటారు. ప్రతి మహిళ బతుకమ్మ వేడుకలలో పాల్గొనాలనే సంతోషం ,ప్రేమ, అభిమానం కనబరుస్తుంది. ఈ తరుణంలో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన పసునూరు రమాదేవి అనే మహిళ బతకమ్మ పై ఉన్న ప్రేమను గత 14 సంవత్సరాలుగా తెలియజేస్తూ వస్తుంది.బతుకమ్మ అంటే నాకు ప్రాణం అని మనస్ఫూర్తిగా అమ్మవారి మీద ప్రేమతో ప్రతి సంవత్సరం బతుకమ్మను తయారు చేస్తానని పట్టణానికి చెందిన పసునూరి రమాదేవి అన్నారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలలో భాగంగా నిర్వహించే ఎంగిలి పువ్వు, సద్దుల బతుకమ్మలో గత 14 సంవత్సరాలుగా ఆమె మొదటి బహుమతి పొందుతున్నారు. సాధారణంగా మహిళలకు తెలంగాణలో దసరా పండగ వచ్చిందంటే బతుకమ్మ సందడి మొదలవుతుంది. కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన పసునూరు మాధవాచారి భార్య పసునూరు రమాదేవి గత 14 సంవత్సరాలుగా బతుకమ్మ ప్రదర్శనలో మొదటి బహుమతి పొందడం ప్రత్యేకంగా నిలిచింది .గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దేవరకొండ పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి దేవరకొండ మండలంలో కూడా తాను మొదటి బహుమతి గెలిచింది. నాటి నుండి నేటి వరకు మండలంలో బతుకమ్మలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పూలను సేకరించడంలో ఇబ్బంది ఉన్నా మనసు నిండా అమ్మవారి ప్రేమ

గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రమాదేవి మొదటి బహుమతి పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆమెను శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆంజనేయ స్వామి అయ్యప్ప సహిత దేవాలయ కమిటీ సభ్యులు బహుమతులను అందజేసి అభినందించి సన్మానం చేస్తున్నారు. దసరా ఉత్సవంలో కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి చేతులమీదుగా ఆమెకు బహుమతిని అందజేసి సన్మానం చేశారు .ఈ సందర్భంగా పసునూరి రమాదేవి కొండమల్లేపల్లి ఉండడంతో కష్టమైనా ఇష్టంగా పూలను సేకరించి అందరిలో ప్రత్యేకంగా తయారు చేయడం ఆమె ప్రత్యేకత. నేను ఎప్పుడు కూడా బహుమతి కోసం బతుకమ్మను తయారు చేయలేదని అమ్మవారి మీద ఉన్న ప్రేమతో అభిమానంతో ఆడపడుచు గా బతుకమ్మ ఆడాలనే కుతూహలంతో మనస్ఫూర్తిగా నేను బతుకమ్మను తయారు చేస్తాను .వరుసగా నాకు మొదటి బహుమతి రావడం సంతోషంగా ఉంది అని పసునూరు రమాదేవి తమ ఆనందాన్ని తెలుగు ప్రభకు తెలిపారు.

హైదరాబాద్ ఇందిరా పార్కులో (ధర్నా చౌక్) నందు పర్మిషన్ ఇవ్వనందున ఆల్వాల్లోని మచ్చ బొల్లారంలో

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 19 : వారికి సంఘీభావంగా బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు ముదిరాజ్, కొడంగల్ ముద్దు బిడ్డ కూర వెంకయ్య ముదిరాజ్, బీసీఎఫ్ రాష్ట్ర యువత అధ్యక్షులు గుమ్మడి శ్రీశైలం, సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి సారుగు నరేష్ ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు రేగుల నారాయణ, కోట్ల పుష్పలత ముదిరాజ్ బీసీఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లింగనబోయి సీతా మహాలక్ష్మి, గద్దె రత్నా కుమారి, రజిని, సుప్రియ, కృష్ణ స్వామి మరియు పిట్టల అరుణ్ బోయిని హన్మంతు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్స్:-

రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీఏలో రిజర్వేషన్ పెంచి ముదిరాజులను బిసి డి నుంచి బిసి ఏలో

కలపాలి.

స్థలం:- మచ్చ బొల్లారం (సెలెక్ట్ టాకీస్ దగ్గర)

బిసి సామాజిక వర్గానికి 50 శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాల్లో కల.

టీమిండియా చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా!

బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భారత పురుషుల క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మాజీ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు చీఫ్ సెలెక్టర్‌గా ఉన్న అజిత్ అగార్కర్ స్థానంలో ఓజా వ్యవహరించనున్నారు. మరోవైపు, మాజీ స్పిన్నర్ రమేష్ పవార్‌కు కూడా సెలక్షన్ కమిటీలో చోటు దక్కింది. మరి ఓజా నేతృత్వంలోని కమిటీ టీమిండియా ఎంపికలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

పారా ఆసియా క్రీడల్లో భారత్ విజయకేతనం

రెండు స్వర్ణాలు.. ఒక రజతం కైవసం

షూటింగ్‌లో మోనా అగర్వాల్‌కు పసిడి..

అవనీ లేఖరాకు వెండి పతకం

లాంగ్‌జంప్‌లో నిషాద్ కుమార్ అద్భుత ప్రదర్శన

ఐచీ, అక్టోబర్ 19: పారా ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ దేశానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకొస్తున్నారు. సోమవారం జరిగిన పోటీల్లో భారత క్రీడాకారులు రెండు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకాన్ని సాధించి విజయభేరి మోగించారు. మహిళల షూటింగ్‌లో మోనా అగర్వాల్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, అవనీ లేఖరా రజత పతకంతో మెరిశారు. మరోవైపు పురుషుల లాంగ్‌జంప్‌లో నిషాద్ కుమార్ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. **షూటింగ్‌లో భారత క్రీడాకారిణుల ఆధిపత్యం** మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్‌హెచ్-1 విభాగంలో భారత షూటర్లు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఫైనల్ పోటీలో మోనా అగర్వాల్ 250 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. మరో భారత క్రీడాకారిణి అవనీ లేఖరా 249.6 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించారు. ఒకే విభాగంలో భారత క్రీడాకారిణులు తొలి రెండు స్థానాలను దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. దక్షిణ కొరియాకు చెందిన లీ యున్రీ కాంస్య పతకాన్ని సాధించారు. మోనా అగర్వాల్ తన అసాధారణ ప్రతిభతో గత పారా ఆసియా క్రీడల రికార్డును అధిగమించడం విశేషం. గతంలో చైనాలోని హాంగ్‌జౌలో జరిగిన పారా ఆసియా క్రీడల్లో అవనీ లేఖరా నమోదు చేసిన స్కోరును అధిగమిస్తూ మోనా అగ్రస్థానంలో నిలిచారు. ఈ విజయంతో భారత షూటింగ్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో తన సామర్థ్యాన్ని మరోసారి చాటుకుంది. **లాంగ్‌జంప్‌లో నిషాద్ కుమార్‌కు పసిడి** అథ్లెటిక్స్ విభాగంలోనూ భారత్‌కు మరో స్వర్ణ పతకం లభించింది. పురుషుల టీ47 లాంగ్‌జంప్ పోటీలో రెండుసార్లు పారాలింపిక్స్ రజత పతక విజేత నిషాద్ కుమార్ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని సాధించాడు. ఈ విభాగంలో తొలిసారిగా పోటీపడుతున్నప్పటికీ ఏమాత్రం ఒత్తిడికి లోనుకాకుండా తన సత్తాను చాటుకున్నాడు. తన అత్యుత్తమ ప్రదర్శనగా 7.11 మీటర్ల దూరం దూకి ప్రత్యర్థులను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను నిరూపించుకున్న నిషాద్ కుమార్, కొత్త విభాగంలోనూ పతకాన్ని సాధించడం భారత క్రీడారంగానికి గర్వకారణంగా నిలిచింది. విభిన్న క్రీడా విభాగాల్లో పోటీపడుతూ పతకాలు సాధిస్తున్న భారత పారా క్రీడాకారులు తమ పట్టుదల, కఠోర శ్రమతో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. **భారత క్రీడాకారులకు అభినందనలు** వైకల్యాలను అధిగమించి ప్రపంచస్థాయి పోటీల్లో పాల్గొంటూ అత్యుత్తమ ప్రదర్శనలు చేయడం పారా క్రీడాకారుల అంకితభావానికి నిదర్శనం. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ లక్ష్య సాధన కోసం వారు చేస్తున్న కృషి ఎంతోమందికి స్ఫూర్తినిస్తోంది. షూటింగ్, అథ్లెటిక్స్ విభాగాల్లో భారత క్రీడాకారులు సాధించిన విజయాలు దేశ క్రీడాభిమానుల్లో ఆనందాన్ని నింపాయి. రానున్న పోటీల్లోనూ భారత క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించి దేశ కీర్తిని ఇనుమడింపజేయాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

జింబాబ్వేపై భారత మహిళల ఘనవిజయం

• 2-0తో సిరీస్ కైవసం

రాయ్‌పూర్: జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో భారత మహిళల జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో షఫాలీ వర్మ 25 బంతుల్లో 55 పరుగులతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడగా, కెప్టెన్ స్మృతి మంధాన 25 బంతుల్లో 47 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. దీంతో భారత్ కేవలం 8.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. చివరి టీ20లోనూ గెలిచి సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భారత జట్టు భావిస్తోంది.

విమానంలోనూ నిరాడంబరత చాటిన రాహుల్ ద్రవిడ్

- అభిమానిని ఆప్యాయంగా పలకరించి ఆటోగ్రాఫ్.. సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన వీడియో

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తన నిరాడంబరతతో మరోసారి అభిమానుల మనసులు గెలుచుకున్నారు. క్రికెట్ మైదానంలో ప్రశాంతతకు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఆయన.. మైదానం బయట కూడా అదే హుందాతనాన్ని ప్రదర్శించారు. సాధారణ ప్రయాణికుడిలా విమానంలో ప్రయాణిస్తూ ఓ అభిమాని అడిగిన ఆటోగ్రాఫ్‌ను చిరునవ్వుతో అందించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. **విమానంలో ఊహించని ఆనందం** ముగ్గురు తోబుట్టువులు ఇండిగో విమానంలో ప్రయాణిస్తుండగా, అదే విమానంలో రాహుల్ ద్రవిడ్ ఉండటాన్ని గుర్తించారు. దీంతో వారు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. వారిలో ఒకరు ధైర్యం చేసి ద్రవిడ్ వద్దకు వెళ్లి ఆటోగ్రాఫ్ కోరగా, ఆయన ఏమాత్రం అసహనం వ్యక్తం చేయకుండా సంతకం చేసి ఇచ్చారు. ఈ అరుదైన సందర్భాన్ని మరో వ్యక్తి తన కెమెరాలో చిత్రీకరించాడు. విమాన ప్రయాణంలో జరిగిన ఈ చిన్న సంఘటన అభిమానులకు మధుర జ్ఞాపకంగా మిగిలింది. **విమానాశ్రయ బస్సులోనూ అదే నిరాడంబరత** విమాన ప్రయాణం ముగిసిన తర్వాత విమానాశ్రయంలోని బస్సులో కూడా ద్రవిడ్‌ను ఆ అభిమానులు మరోసారి చూశారు. ఆ సందర్భాన్ని సైతం వీడియోగా చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ వీడియోను చూసిన క్రికెట్ అభిమానులు ద్రవిడ్ సాదాసీదా ప్రవర్తనను ప్రశంసిస్తున్నారు. ప్రముఖ క్రికెటర్ అయినప్పటికీ అభిమానుల పట్ల ఆయన చూపిన ఆదరణ అందరినీ ఆకట్టుకుంటోంది. **'ఇందిరానగర్ కా గూండా.. నిజ జీవితంలో చాలా మంచివారు'** ఈ వీడియోకు అభిమానులు పెట్టిన వ్యాఖ్య మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో ఓ ప్రకటనలో ద్రవిడ్ కోపంగా నటిస్తూ చెప్పిన 'ఇందిరానగర్ కా గూండా' అనే సంభాషణ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రాచు ర్యం పొందింది. సాధారణంగా ప్రశాంతంగా కనిపించే ద్రవిడ్ ఆ ప్రకటనలో భిన్నమైన పాత్రలో కనిపిం చడంతో ఆ సంభాషణ అభిమానులకు గుర్తుండి పోయింది. తాజాగా విమానంలో ఆయన అభిమానితో ఆప్యాయంగా వ్యవహరించిన వీడియోకు అదే విషయా న్ని ప్రస్తావిస్తూ వ్యాఖ్యను జోడించారు. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న తర్వాత పెద్ద సంఖ్యలో వీక్షణలు వచ్చాయి. ద్రవిడ్ ఆటోగ్రాఫ్ ఇచ్చిన తీరు, అభిమానులతో మాట్లాడిన విధానం నెటిజన్లను ఆకట్టు కున్నాయి. మైదానంలోనే కాకుండా సాధారణ జీవిత ంలోనూ తన వ్యక్తిత్వంతో అభిమానుల ప్రేమను పొం దుతున్న రాహుల్ ద్రవిడ్ మరోసారి వార్తల్లో నిలిచారు.

భువీ రాకతో బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలి

- మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 19: భారత క్రికెట్ జట్టు పేస్ బౌలింగ్ విభాగంపై మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశారు. సీనియర్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ జట్టులోకి తిరిగి రావడంతో జస్‌ప్రీత్ బుమ్రాపై పనిభారాన్ని తగ్గించాలని సూచించారు. వచ్చే ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని బుమ్రాను మూడు ఫార్మాట్లలోనూ నిరంతరం ఆడించకూడదని అభిప్రాయపడ్డారు. **భువీ అనుభవం జట్టుకు బలం** సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి తిరిగి వచ్చిన భువనేశ్వర్ కుమార్ అనుభవం జట్టుకు ఎంతో ఉపయోగపడుతుందని రవిశాస్త్రి పేర్కొన్నారు. ఐపీఎల్‌లో అతడు చూపిన ప్రదర్శన, బంతిని స్వింగ్ చేయగల సామర్థ్యం న్యూజిలాండ్ పరిస్థితులకు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. పరిమిత ఓవర్ల క్రికెట్‌తో పాటు టెస్టుల్లోనూ అతడికి అవకాశాలు కల్పించాలని సూచించారు. **బుమ్రా పనిభారంపై దృష్టి** బుమ్రా గాయాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రవిశాస్త్రి అన్నారు. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యమిస్తూ, వన్డేలు, టీ20ల్లో అవసరాన్ని బట్టి మాత్రమే ఆడించాలని సూచించారు. న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌లో బుమ్రా సేవలు కీలకమని పేర్కొన్నారు. **ప్రపంచకప్ సన్నాహకాలకు కీలకం** న్యూజిలాండ్ పర్యటన భారత జట్టుకు ఎంతో ముఖ్యమైనదని రవిశాస్త్రి అభిప్రాయపడ్డారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌తో పాటు 2027 వన్డే ప్రపంచకప్ సన్నాహకాలకు ఈ పర్యటన ఉపయోగపడుతుందని తెలిపారు. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా పిచ్‌ల పరిస్థితుల్లో కొన్ని పోలికలు ఉండే అవకాశం ఉందని, అందువల్ల ఈ పర్యటనలో ఆటగాళ్ల ప్రదర్శన భవిష్యత్ ప్రణాళికలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఘనంగా ముగిసిన గుర్రపు స్వారీ పోటీలు

• రాష్ట్ర స్థాయి అశ్వక్రీడల్లో యువ క్రీడాకారుల ప్రతిభాపాటవాలు

హైదరాబాద్, అక్టోబర్ 19: హైదరాబాద్‌లోని గండిపేట హైదరాబాద్ పోలో అండ్ రైడింగ్ క్లబ్ వేదికగా నిర్వహించిన రెండో తెలంగాణ రాష్ట్ర స్థాయి గుర్రపు స్వారీ పోటీలు ఘనంగా ముగిశాయి. అక్టోబర్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో వివిధ వయో విభాగాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. తెలంగాణ అశ్వక్రీడల సంఘం సహకారంతో నిర్వహించిన ఈ పోటీల్లో గుర్రపు స్వారీ, గుర్రాలతో అడ్డంకులను అధిగమించే పోటీలు సహా పలు విభాగాల్లో క్రీడాకారులు పోటీపడ్డారు. **విభిన్న విభాగాల్లో పోటీలు** పోటీల్లో భాగంగా డ్రెస్సాజ్, షో జంపింగ్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పిల్లలు, జూనియర్లు, యువ క్రీడాకారులు, ఓపెన్ విభాగాల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా తక్కువ ఎత్తులోని అడ్డంకులను దాటే పోటీలను ప్రారంభస్థాయి క్రీడాకారులకు అందుబాటులో ఉంచడంతో కొత్తగా ఈ క్రీడలోకి అడుగుపెట్టిన వారికి తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభించింది. **యువ అశ్వక్రీడాకారుల సత్తా** పోటీల్లో భాగంగా నిర్వహించిన డ్రెస్సాజ్ విభాగంలో సిద్ధార్థ్ దత్తా, గౌతమ్ సంజయ్ సుజనాని తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. పిల్లల విభాగంలో సిద్ధార్థ్ దత్తా విజేతగా నిలవగా, జూనియర్ విభాగంలో గౌతమ్ సంజయ్ సుజనాని అగ్రస్థానాన్ని సాధించారు. షో జంపింగ్ విభాగంలోనూ పలువురు క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. అబ్దుల్ మానన్ ఓపెన్ విభాగంలో విజయం సాధించగా, ఇతర విభాగాల్లోనూ యువ క్రీడాకారులు పతకాలు, బహుమతులు దక్కించుకున్నారు. **జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన క్రీడాకారులు** రాష్ట్ర స్థాయి పోటీలకు ముందు అక్టోబర్ 14 నుంచి 16 వరకు ఇదే వేదికపై నిర్వహించిన జాతీయ అర్హత పోటీల్లో 18 మంది క్రీడాకారులు జూనియర్ జాతీయ అశ్వక్రీడల పోటీలకు అర్హత సాధించారు. రెండు రోజుల పాటు జరిగిన ఆ పోటీల్లో మొత్తం 58 ప్రదర్శనలు నమోదయ్యాయి. డ్రెస్సాజ్ విభాగంలో అనెట్ సలోమీ కాస్టెలినో 71.61 శాతం స్కోరుతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. తెలంగాణలో అశ్వక్రీడలను ప్రోత్సహించడం, యువ క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఇటువంటి పోటీలు నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

మంగళవారం, అక్టోబర్ 20, 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

వారసుడి సినిమాలో సింహం ఓ మెరుపులా!

యంగ్ డైరెక్టర్ మల్లిడి వశిష్ట దర్శకత్వంలో నందమూరి వారసుడు మోక్షజ్ఞ టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. ఎంతో మంది దర్శకుల పేర్లు పరిశీలనలోకి వచ్చినా? చివరికి –బింబిసార– ఫేం వశిష్ట వైపు నందమూరి బాలకృష్ణ మొగ్గు చూపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై నందమూరి అభిమానుల్లో.. సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మోక్షజ్ఞ తొలి సినిమా కావడంతో ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు వశిష్ట ప్రత్యేక కసరత్తులు చేస్తున్నారు. కథా చర్చల దగ్గరి నుంచి ప్రతీ విషయంలోనూ బాలయ్య స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అయితే మోక్షజ్ఞ లాంచ్ పర్ఫెక్ట్‌గా ఉండాలనే ఉద్దేశంతో సినిమాలో బాలకృష్ణ గెస్ట్ అప్పీయరెన్స్ ఇవ్వబోతున్నారనే వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ గెస్ట్ రోల్ కేవలం సినిమాకు ఒక పవర్ ప్యాక్డ్ టేకాఫ్ లాగా మాత్రమే ఉంటుందని తెలుస్తోంది. 100 సార్లు అడిగితే గానీ.. సాధారణంగా స్టార్ హీరో వారసుడి లాంచ్ సినిమాలో కనిపిస్తే ఆ క్రేజ్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది. అయితే స్క్రీన్ మీద బాలకృష్ణే ఎక్కువ సేపు కనిపిస్తే? అది డెబ్యూ హీరో అయిన మోక్షజ్ఞకు మైనస్‌గా మారుతుందనే జాగ్రత్తను వశిష్ట ముందుగానే ప్లాన్ చేసినట్లు సమాచారం. సీనియర్ హీరో స్థాయికి తగినట్లుగా సినిమా మొత్తం ఉంటే? కొత్త హీరో ఎలివేషన్ తగ్గే ప్రమాదం ఉందని భావించిన దర్శకుడు బాలయ్య పాత్రను కేవలం ఒక మెరుపులా.. సరిగ్గా ఇంట్రడక్షన్ కీలకమైన టేకాఫ్ సన్నివేశాలకే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నారట. ఈ గెస్ట్ రోల్ ద్వారా సినిమాకు కావాల్సినంత హైప్ రావడం ఖాయమని.. అదే సమయంలో మోక్షజ్ఞకు పూర్తి స్థాయి హీరోగా ప్రతిభను ప్రదర్శించడానికి తగినంత స్పేస్ దొరుకుతుందని తెలుస్తోంది. నందమూరి అభిమానుల అంచనాలను నిలబెడుతూనే మోక్షజ్ఞ సోలో హీరోగా టాలెంట్‌ను నిరూపించుకోవడానికి ఈ ప్లానింగ్ ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారుట. నందమూరి నట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మోక్షజ్ఞ మీద ఉండటంతో ఆయన మేకోవర్, డ్యాన్సులు, యాక్షన్ సీక్వెన్స్‌ల విషయంలో ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు తెలుస్తోంది. సినిమా ప్రారంభం నుండి ఎంతో పకడ్బందీగా స్క్రిప్ట్ వర్క్ జరుపుకున్న ప్రాజెక్ట్ పై అంచనాలు అంతకంతకు పెరుగుతున్నాయి. బాలయ్య ఇచ్చే ఆ చిన్న మెరుపు సినిమాకు బిగ్గెస్ట్ ఓపెనింగ్స్‌ను తెచ్చిపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని..ఆ తర్వాత సినిమాను పూర్తిగా మోక్షజ్ఞ తన భుజాలపై మోస్తారని తెలుస్తోంది.

నాలుగు రోజుల్లోనే రూ.400 కోట్ల క్లబ్‌లోకి రజనీ..

ఓవర్సీస్‌లో 'ధురంధర్ 2' రికార్డు బద్దలు!

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్ 2' బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. విడుదలైన నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 424.25 కోట్ల వసూళ్లు సాధించింది. దీంతో రూ. 400 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. మరోవైపు 2026లో భారతీయ సినిమాల్లో ఓవర్సీస్ తొలి రోజు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ క్రమంలో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2'ను వెనక్కి నెట్టింది.

ఆదివారం ఒక్కరోజే 'జైలర్ 2' భారత్‌లో రూ. 55.85 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. శనివారం వచ్చిన రూ.47.25 కోట్లతో పోలిస్తే ఆదివారం వసూళ్లు 18.2 శాతం పెరిగాయి. విడుదలైన తొలి రోజు రూ. 59.70 కోట్లు రాబట్టిన ఈ చిత్రం.. రెండో రోజు రూ. 37.10 కోట్లకు పరిమితమైంది. ఆ తర్వాత వారాంతంలో మళ్లీ పుంజుకుంది. ఇప్పటివరకు భారత్‌లో ఈ సినిమా నెట్ వసూళ్లు రూ. 199.90 కోట్లకు చేరాయి. పన్నులతో కలిపిన దేశీయ వసూళ్లు రూ. 234.25 కోట్లు కాగా.. విదేశాల్లో రూ. 190 కోట్లు రాబట్టింది. దీంతో ప్రపంచవ్యాప్త వసూళ్లు రూ. 424.25 కోట్లకు చేరినట్లు ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. విదేశీ మార్కెట్లో తొలి రోజు వసూళ్లలో 'జైలర్ 2' సుమారు రూ. 57 కోట్లు సాధించింది. 'ధురంధర్ 2' తొలి రోజు రాబట్టిన రూ. 52 కోట్లను అధిగమించింది. ఈ జాబితాలో రామ్‌చరణ్ నటించిన 'పెద్ది' రూ. 28 కోట్లతో మూడో స్థానంలో ఉంది. విజయ్ 'జన నాయగన్' రూ. 27.50 కోట్లు, మలయాళ చిత్రం 'దృశ్యం 3' రూ. 25 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

ఆదివారం వసూళ్లలో తమిళ వెర్షన్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ భాషలో రూ. 39.95 కోట్ల నెట్ వసూళు వచ్చాయి. తెలుగు వెర్షన్ రూ. 9.50 కోట్లు, హిందీ వెర్షన్ రూ. 5.75 కోట్లు, కన్నడ వెర్షన్ రూ. 65 లక్షలు రాబట్టాయి. అన్ని భాషల్లో కలిపి 15,473 ప్రదర్శనలకు సగటున 62 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. నాలుగు రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిన 'జైలర్ 2'కు ఇప్పుడు అసలు పరీక్ష మొదలుకానుంది. వారాంతపు జోరును వారం మధ్యలోనూ కొనసాగిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

పండుగ కళ ఉట్టిపడేలా శ్రీలీల వైబ్స్ దసరా వైబ్స్

దసరా వైబ్స్ ఒక రోజు ముందే వచ్చేసాయి. శ్రీలీల తన తాజా ట్రెడిషనల్ లుక్‌తో దసరా వైబ్స్ ని క్రియేట్ చేసింది. సోషల్ మీడియాలో మరోసారి అందరినీ మంత్రముగ్ధులను చేసింది. సంప్రదాయబద్ధమైన దుస్తులలో మెరిసిపోతూ.. పండుగ శోభను.. దసరా నవరాత్రుల కళను పర్ఫెక్ట్‌గా ప్రతి బింబించింది. నదిటిన బొట్టు.. క్లాసిక్ ఆభరణాలు.. రాజసం ఉట్టిపడే స్టైలింగ్‌తో డివైన్ బ్యూటీలా అలరించింది. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే కామెంట్ సెక్షన్ అభిమానుల ప్రేమతో, హార్ట్ ఎమోజీలతో నిండిపోయింది. తోటి సినీ ప్రముఖులతో పాటు లక్షలాది మంది ఫ్యాన్స్ –అందాల దేవత–, –ఎథీరియల్ క్వీన్– అంటూ ప్రశంసలు కురిపించారు. నెటిజన్లు తన అందమైన నవ్వుకి, ఆకర్షణీయమైన చూపులకు ఫిదా అవుతూ కామెంట్ల రూపంలో తమ అభిమానాన్ని చాటుకున్నారు. వెస్ట్రన్ వేర్ అయినా.. ట్రెడిషనల్ వేర్ అయినా తనదైన శైలిలో క్యారీ చేయడంలో శ్రీలీల దిట్ట. ఇండియన్ సినీ పరిశ్రమలో అత్యంత వర్సటైల్ ఫ్యాషన్ ఐకాన్లలో ఒకరిగా నిలిచిన ఈ భామ ఈ కొత్త ఫోటోషూట్‌లో ఎంతో సహజమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో అలరించింది. క్లాసిక్ డిజైన్స్, మోడర్న్ టచ్‌ను సమన్వయం చేస్తూ ఈ అవుట్‌ఫిట్ ట్రెండింగ్‌గా మారింది. ఈ పండుగ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే కాకుండా శ్రీలీలకున్న స్టార్ పవర్‌ను మరోసారి నిరూపించింది. తన గ్లామర్, ఎనర్జిటిక్ యాక్టింగ్‌తో టాలీవుడ్ – సౌత్‌లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతున్న ఈ బ్యూటీ తన ప్రతి లుక్‌తోనూ...వరుస సినిమాలతోనూ ఫ్యాన్స్ అంచనాలను మరింత పెంచేస్తోంది.

స్టోరీ రివీల్ చేసిన విశ్వక్ సేన్!

సాధారణంగా ఒక సినిమా తెరకెక్కుతోంది అంటే కచ్చితంగా సినిమా అందరూ చూడాలి. అప్పుడే నిర్మాతకు డబ్బులు వస్తాయి.. అయితే కొంతమంది ఫ్యామిలీ ఆడియన్స్ ను టార్గెట్ గా చేసుకొని సినిమాలు చేస్తూ కోట్లు కొల్లగొడుతుంటే.. మరి కొంతమంది మాస్ ఆడియన్స్ ను దృష్టిలో పెట్టుకొని సినిమాలు చేస్తూ సక్సెస్ అవుతున్నారు. అయితే ఇక్కడ తాను కూడా ఇందుకు అతీతం కాదు అని, తాను ప్రత్యేకించి జెన్జీ యువతను టార్గెట్ గా చేసుకొని సినిమా చేశాను అంటూ స్పష్టంగా వివరణ ఇచ్చారు విశ్వక్ సేన్ .. అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం ఫలక్నుమా దాస్ సినిమా తర్వాత అంతే కసితో కోపంతో తీస్తున్న చిత్రం కల్ట్ అని చెప్పిన విశ్వక్ సేన్.. అసలు ఈ సినిమా ఎవరిని టార్గెట్ గా చేసుకొని చేస్తున్నారు అనే విషయంపై కూడా క్లారిటీ ఇచ్చారు. అసలు విషయంలోకి వెళ్తే.. కథ, స్క్రీన్ ప్లే, డైరెక్టర్, నటుడిగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం కల్ట్. ఈ సినిమా ట్రైలర్ ను రీసెంట్ గా విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. "జెన్ జీ ను టార్గెట్ గా చేసుకొని తీసిన సినిమా కల్ట్. ఇది ప్రతి ఒక్కరి కోసం తీసిన సినిమా కాదు.. ఈ విషయం నాకు స్పష్టంగా తెలుసుప్రతి ఒక్కరిని క్యాటగరైజ్ చేసుకుని తీసిన సినిమా కాదు. నాకు క్లియర్ విజన్ ఉంది . నేను కచ్చితంగా యువతను, జెన్ జీ ను టార్గెట్ గా చేసుకొని ఈ కల్ట్ సినిమా తెరకెక్కిస్తున్నాను. ముఖ్యంగా ప్రాజెక్టు ఎక్స్, స్క్విడ్ గేమ్ కలిస్తే కల్ట్. ఈ రెండు నా ఫేవరెట్ చిత్రాలు.. ఈ రెండు చిత్రాలను కలిపి తీసిన సినిమానే కల్ట్. గోవాలో ఒక ఇన్సిడెంట్ జరిగినప్పుడు.. నేను చాలా బాధపడ్డాను.. అక్కడ ఇద్దరు తెలుగు వాళ్ళను కొట్టి చంపేశారు. ముఖ్యంగా ఆ అంశం నన్ను మరింతగా ఆలోచింపజేసింది. ఆ తర్వాత కూడా గోవాలో నాన్ లోకల్ వాళ్లను ఎలా ట్రీట్ చేస్తారో చాలామందికి తెలుసు. నేను ఈ క్యారెక్టర్ రాస్తున్నప్పుడు మధ్యలో నాకు ఈ సంఘటన మరింత కలిచి వేసింది. ఈ సినిమాలో నేనొక పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషిస్తున్నాను. హైదరాబాదులో ఒక పోలీసు ఉంటాడు. మధ్యలో ఈ ఇన్సిడెంట్ వచ్చినప్పుడు ఆట మరో లెవెల్ కి వెళ్తుంది. ఈ డిఎస్పి సంకల్ప నాయక్ (విశ్వక్ సేన్) అనే వ్యక్తి హైదరాబాదు నుండి కావాలని గోవా కి పోస్టింగ్ తీసుకొని వెళ్తాడు. నాన్ లోకల్ ను ఎవరైనా కొడితే.. ఈ డిఎస్పి వాళ్ళని కొడుతూ ఉంటాడు. స్టెరాయిడ్స్ తీసుకున్న వ్యక్తి ఎలా ప్రవర్తిస్తాడో అలా.. ఇదే ఈ సినిమా.. అంటూ స్టోరీ కూడా రివీల్ చేశారు విశ్వక్ సేన్. చాలా క్లియర్ గా యువత, జెన్ జీ కోసమే ఈ మూవీ చేశానని, ఆయన క్లారిటీ ఇవ్వడం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇకపోతే ఇంతకు ముందు విడుదల చేసిన టీజర్ లో స్టోరీ గురించి చెబితే.. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ లో చూపించిన రక్తపాతం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ముఖ్యంగా సెన్సార్ హద్దులను మీరుతూ ఆర్.రేటెడ్ మూవీగా టాలీవుడ్ లో తెరకెక్కుతోందంటూ చెబుతున్న ఈ సినిమా అసలు జెన్ జీను ఏ విధంగా ఆకట్టుకుంటుందో చూడాలి.

తెలంగాణ కోడలిని అంటూ నేషనల్ క్రష్ సగర్వంగా!

పాన్ ఇండియా లో స్టార్ హీరోయిన్‌గా వెలిగిపోతున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న మరోసారి వినయంతో అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. ప్రస్తుతం వరుసగా సినిమాలతో బిజీగా ఉండే కథానాయికల్లో ఒకరిగా ఉన్నా? సాంప్రదాయాలకు, స్థానిక సంస్కృతికి రష్మిక ఇచ్చే గౌరవం అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకల్లో రష్మిక పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక తెలంగాణ మహిళలతో కలసి రష్మిక ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఆడటం అక్కడ ఉన్న వారందరినీ ఆశ్చర్యానికి.. ఆనందానికి గురిచేసింది. సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతూ ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సామాన్య మహిళలతో కలిసి పాటలు పాడుతూ అడుగులు వేస్తూ వేడుకలను జరుపుకున్నారు. దేశవ్యాప్తంగా క్రేజ్ ఉన్న ఒక స్టార్ హీరోయిన్ ఇలా వీధిలో అందరితో కలిసిపోవడం, స్థానిక పండుగలో పాలుపంచుకోవడం ఆమెలోని ఎంతో సింపుల్ స్వభావాన్ని ఆవిష్కరించింది. –నేను తెలంగాణ కోడలిని. తెలంగాణ ఇంటి ఆడపడుచునని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడుతున్నాను– అని సంతోషంగా ప్రకటించారు. ఇక్కడి ప్రజలు చూపించే ఆప్యాయత, ప్రేమ తనకు ఎంతో ప్రత్యేకమైనవని, ఈ నేలతో తనకున్న అనుబంధం మాటల్లో చెప్పలేనిదని భావోద్వేగంతో వెల్లడించారు. ఈ మాటలు విన్న తెలంగాణ ప్రజలు, అభిమానులు ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. సంస్కారవంతంగా ఉండటం చూసి విజయ్ దేవరకొండ నిజంగా ఎంతో లక్కీ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. విజయ్ దేవరకొండ కుటుంబంతో.. ఆయన మూలాలతో రష్మికకు ఉన్న అనుబంధం గురించి ఇండస్ట్రీలో ఎప్పటినుంచో ఆసక్తికరమైన చర్చలు ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్మిక తెలంగాణ సంస్కృతిని తన సొంత సంస్కృతిగా భావించి ఇంత గౌరవంగా బతుకమ్మ ఆడటం వారి బంధానికి మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ప్రస్తుతం గ్లామర్ ప్రపంచంలో చాలామంది స్టార్లు తమ చుట్టూ ఒక ప్రత్యేకమైన సరిహద్దులను ఏర్పరచుకుని సామాన్యులకు దూరంగా ఉంటారు. కానీ రష్మిక మాత్రం తన వద్దకు వచ్చే అభిమానులతో, సామాన్య ప్రజలతో ఎంతో ఆప్యాయంగా మెలుగుతూ ఉంటారు. పాన్ ఇండియా రేంజ్‌లో భారీ బడ్జెట్ సినిమాలు చేస్తున్నా? భారతీయ మూలాలను మర్చిపోకుండా ఇలా సాంప్రదాయ వేడుకలకు ప్రాధాన్యత ఇవ్వడం రష్మిక ప్రత్యేకతను చాటిచెబుతోంది. మొత్తానికి బతుకమ్మ పండుగ సందర్భంగా రష్మిక చూపించిన ఆప్యాయత, సింప్లిసిటీ తెలంగాణ మహిళల మనసులను దోచుకున్నాయి. తెలంగాణ సాంప్రదాయాన్ని ఇంత గొప్పగా గౌరవిస్తూ తెలంగాణ కోడలిని అని గర్వంగా ప్రకటించిన రష్మికకు స్థానిక ప్రజలు... అభిమానుల నుంచి మద్దతు లభిస్తోంది.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888